# కర్నూలు | నంద్యాల వార్త

29 ఆగస్టు , 2022 సోమవారం పేజీలు 4






# శ్రీశైలంకు డ్యాం 7 గేట్ల నుండి నీటి విడుదల..



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ నుండి వచ్చిచేరే వరద నీరు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరడంతో ఇంజనీర్లు 7 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి దిగువ సాగర్‌కు 1,96,525 నీటిని విడుదల చేయడం జరుగుతుంది. కాగా జలశయం వరద నీటితో తోనికిసులాడుతుంది. ఈ నేపద్యాంలోంని శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 1,52,292 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 36,111 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,15,444 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,03,847 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 885.00 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 215.8070 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,924 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

## బహిరంగ ప్రదేశాలలో.. మాద్యపానం నిషేధం

– జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్

**కర్నూలుక్రైం, ఆగస్టు28, ప్రభాతవార్త:** కర్నూలు సేఫ్ సిటీలో భాగంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు ప్రతి రోజు రా త్రి పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతు న్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారి పై, అర్థరాత్రి అనవసరంగా రోడ్ల పై తిరిగే యువకులను హెచ్చరిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. అనవసరంగా తిరుగుతున్న యువకుల వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో కర్నూలు మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నంద్యాల చెక్‌పోస్టు, నందికొట్కూరు రోడ్డు దగ్గర ఆదివారం విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి మరియు పోలీసులు తనిఖీలు నిర్వహించి బహిరంగంగా మద్యపానం సేవిస్తున్న ముగ్గురి పై కేసులు నమోదు చేశారు. మద్య పానం సేవించే వారిని పట్టుకుని కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ప్రజలు మద్యం సేవించడం నేరమని అత్యవసరమైతే తప్ప అనవసరంగా రోడ్డు పై తిరగకూడదని పోలీసులు యువ తను హెచ్చరించారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 100కు డయల్ చేయాలని పోలీసులు సూచించారు.



- రూ.23 వేలకే నలుగురు సస్పెండ్ చేశారు
- రూ.10 కోట్ల, 14శాతం నిధులు కథ కంచికేనా?
- పెద్ద చేపలను వదిలి చిన్నచేపలను సస్పెండ్ చేశారు



## పెద్ద చేపను వదిలి.. చిన్న చేపను పట్టారు..!

**నంద్యాల మున్సిపాలిటి కార్యాలయంలో గత వారంరోజుల క్రితం వరకు ఎంతో హడావిడిగా ఉండేది. కేవలం సచివాలయ ఉద్యోగుల వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగులు ఒక్కొక్కరి దగ్గర రూ.700ల ప్రకారం వసూలుచేశారని అరోపణలతో మున్సిపాలిటికి చెందిన నలుగు ఉద్యోగులను విధుల నుంచి సస్పెండ్ చేశారు. జిల్లా కలెక్టర్ మున్సిపాలిటిపై జరుగుతున్న తతాంగాన్ని విజిలెన్స్‌శాఖకు బదిలీచేస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు విజిలెన్స్‌శాఖ అధికారులు మున్సిపాలిటిలోని పలు రిజిస్టర్‌లను, రికార్డులను తనిఖీచేసినట్లు తెలుస్తోంది.**

**నంద్యాల, ప్రభాతవార్త :**

పట్టణప్రణాళికకు చెందిన విభాగంలో గత 6 సంవత్సరాల క్రితం నుంచి ఇప్పటి వరకు సుమారుగా రూ.10 కోట్ల మేర సొమ్మును ప్రభుత్వానికి చెల్లించాల్సిన 14శాతం నిధులు దుర్వినియోగం అయ్యాయని పట్టణానికి చెందిన ఒక అడ్వకేట్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. ఆ ఫిర్యాదుపై కార్యాలయంలో విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడ పురపాలక సంఘ కార్యాలయంలో కొన్ని ముఖ్యపత్రాలు, బిల్లులు కాలిపోవడం జరిగిందన్న విషయం బహిర్గతమే. మాజీ ఎమ్మెల్యే మున్సిపాలిటిలో జరుగుతున్న అక్రమాలపై విచారణచేసి నిజమైన దోషులను శిక్షించాలని, పెద్ద చేపలను వదలి చిన్నచేపలను సస్పెండ్ చేయడం తగదని పత్రికా సమావేశాల్లో పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులు తీసుకున్న రూ.700ల సొమ్మును తిరిగి వారి వారి ఖాతాల్లోనే జమచేశారు.

• వివరాలు 2లో



## 'కొలిమిగుండ్ల మండలంలో భారీ వర్షం..'

- పోంగి పొర్లిన వాగులు, వంకలు

**కొలిమిగుండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా భారీ వర్ష ం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షం కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లాయి. కొలిమిగుండ్ల సమీపంలోని ఎర్రవాగు ఉదృతంగా ప్రవహించడంతో ఢాఖానాయిని బ్రిడ్జిలో నీరు పెద్ద ఎత్తున చేరింది. దీంతో వరద నీటిలో ఆర్టీసీ బస్సు నిలిచి పోగా కడప- బళ్లారి రాష్ట్ర హైవేపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నీటి ఉదృతి కారణంగా వాహన చోదకులు శిథిలావస్థలో వున్న ఢాఖానాయిని బ్రిడ్జిలో వెళ్లడానికి భయాందోళనకు గురై వాహనాలు అపి వేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు పెట్నికోట, ఇటిక్యాల, కనకాద్రిపల్లె తదితర అనేక గ్రామాల పరిసరాల్లోని వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహించాయి. కొలిమిగుండ్ల- నాయినిపల్లె మధ్య గల సద్దలవెంగన్న చెరువు పూర్తిగా నిండి పొంగి పొర్లింది. కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లోకి నీరు చేరగా మరికొన్ని చోట్ల కాలనీలు జలమయమయ్యాయి.





## శ్రీశైలం కార్యనిర్వహణాదికారి.. పాలనకు ఏడాది..!

: క్షేత్రాభివృద్ధి మంత్రమే లవన్న దశదిశ.. 2లో



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు28, ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం ను ఏడాది కాలంలోనే అభివృద్ధి మంత్రమే దశధిశగా ఎంచుకోని పాలన సాగించడంలో శ్రీశైలం కార్యనిర్వహణాది కారి ఎస్.లవన్న సఫలికృతుడైయ్యారు. ఈ నేపధ్యాంలోనే గత ఏడాది 2021 సంవత్సరంలో ఆగస్టు 28 వ తేదిన శ్రీశైలం కార్యనిర్వహణాది కారి భాధ్యతలను స్వీకరించారు. క్షేత్రబాధ్యతలను స్వీకరించినప్పటి నుండి క్షేత్రాభివృద్ధి, పరిపాలన విధానంపై ఎన్నో అసంచలనమైన సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోని పాలనధక్షుణిగా, భక్తుల మన్ననలకు తనదైన శైలిలో చెరగని ముద్రవేసుకున్నాడు. క్షేత్ర దర్శనార్థం వచ్చే భక్తజనసందోహం సౌకర్యాలపై నిరంతరం పట్టు సడలింపు లేకుండా శ్రీస్వామి అమ్మవార్లకు అత్యంత ప్రితిపాత్రునిగా, సేవకునిగా తన విధినిర్వహణలో పట్టుసా దించాడు. ఈ నేపధ్యాంలోనే క్షేత్రపాలన అయా విభాగాలల్లో మొకో ్కని దీక్షతో పాలన సాగించడంతో శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం విశిష్టతతో దేశం నలుమూలల వ్యాపించే విధంగా చాటి చేప్పడంతో శ్రీగిరిక్షేత్రంకు ప్రశంసల జల్లులతో ఐ.ఎస్.ఓ 7 ధృవికరణ పత్రాలను సాదించడంలో సఫలికృతుడైయ్యాడు. ఈ దృవికరణ ప్రతాల సాదింపుల్లో అందరి సమిష్టి కృషితోనే సాధ్యం కావడం జరిగిందని తన మనసు లోని మాటను అదికారులు సమావేశంలో వెల్లడిపరచడం తమ సిబ్బందికి మరింత రెట్టింపు ఉత్సాహం తెచ్చిపెట్టాడు. భక్తులందరు ఆలయ వేళలను సులువుగా అవగాహన చేసుకునేందుకు ప్రతిరోజు ఒకే విధమైన ఆలయ వేళలను అమలుకు పిలుపునిచ్చాడు. అదే విధంగా సాదరణ భక్తుల సౌకర్యార్థం వారంలో నాలుగు రోజులపాటు ఉచితంగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించాడు. సామాన్య భక్తులు క్యూలైన్లలో అదికసమయం వేచివుండకుండా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా ప్రణాళికను రూపొందించి తదనుగుణంగా చర్యలు తీసుకున్నాడు. ఎన్నో సంవత్సరాలుగా జాప్యం అవుతున్న అన్నపూర్ణా అమ్మవారి ప్రతిష్టా మహోత్సవంను అత్యంత గణంగా నిర్వహంచి అన్నపూర్ణాదేవి ఆలయమండపంలోనే అక్షరభ్యాసం, అన్నప్రాశనం, జరిపించుకునే అవకాశాన్ని కూడా కల్పించాడు. శ్రీగిరి క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే ప్రముఖ పండుగలైన మహశివరాత్రి, ఉగాది మహోత్సవాలను ఘనంగా నిర్వహించి తన భక్తి బావాన్ని చాటుకున్నాడు. కార్తికమాసం, శ్రావణ మాసోత్సవాల్లో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధకనబరచి సజావుగా నిర్వహించడం జరిగిందో. భక్తుల మదిలో దాగిఉన్నా సంకల్పాలను పసిగట్టి నూతన ఆర్జిత సేవలకు రూపకర్తగా నిలిచాడు. కాగా వీటిలోనే సర్పధోషనివారణ పూజను, అక్షరభ్యాసం, అన్నప్రాశనం, ఉదయాస్తమానసేవ, ప్రదోషకాలసేవ, గతంలో దేవస్థాన సేవగా జరపబడుతున్న సహస్రదీపార్చన, పుష్పాలంకృత ఊయలసేవలను ఆర్జిత సేవలుగా జరిపించుకునే వీలు కల్పిస్తూ గతంలో నిలుపుదల చేసిన స్వర్ణపుష్పార్చన, నవావరణార్చన సేవ, శ్రీవృద్ధమల్లికార్జునస్వామివారి బిల్వార్చన మరియు ఉమామహేశ్వరవ్రతాన్ని తిరిగి ఈ సేవలన్నింటిని భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దేవస్థానఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా తెలిసే విధంగా దేవస్థానం వెబ్‌సైట్‌ను ఆదునికరించి ముఖ్యంగా భక్తులకు వసతి, దర్శనాలు, ప్రత్యక్ష సేవలు ముందస్తు రిజర్వేషన్ పోందేవిధంగానూ, పరోక్షసేవలను జరిపించుకునేందుకు వీలుగానూ వెబ్‌సైట్‌ను మరింత సాంకేతికమైన వరవడితో భక్తులకు అందుబాటులో ఉండే విధంగా కృషిని సల్పాడు. దేవస్థాన వెబ్‌సైట్‌లో ఇ-హుండి, ఇ-డోనేషన్లకు కూడా అవకాశం కల్పిచడంతో ఇప్పడు దేశంలోని ఆలయాల అత్యుత్తమ వైబ్‌సైట్ కూడా ఒకటిగా నిలిచింది. అదే విధంగా మాస్టర్ ప్లాన్‌ను రూపకల్పనలో భాగంగా క్షేత్రాబివృద్ధికి బృహత్తర ప్రణాళికను రూపోందింపచేసి రాబోయే 50 సంవత్సరాలను అవసరాలను దృష్టిలో ఉంచుకోని బృహత్తర ప్రణాళికలకు చర్యలు చేపట్టడం జరిగింది. ఈనేపధ్యాంలోనే భక్తుల సౌకర్యార్థం అమ్మవారి ఆలయంకు సమీపంలో నూతనంగా రాతికట్టడంను దాతల సహకారంతో యాగశాలను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

# నిద్రావస్థలో నిఘా యంత్రాంగం..!

- ఘటనలను కనిపెట్టడంలో వైఫల్యం
- నిఘా నేత్రాలు నిస్ప్రయోజనం



**నంద్యాల క్రైం, ఆగస్టు 28, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రంలో నంద్యాల అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. 2 లక్షలకు పైబడి జనాభా కలిగిన నంద్యాలలో అసాంఘీక కార్యకలాపాలు పెట్రేగిపోతూన్నాయి. రౌడీయిజం, కేటుగాళ్లు, జూదగాళ్లు, వ్యబిచారం, రియల్ దందా, దౌర్జన్యం, దారుణాలు, హత్యలు, రౌడీమూకలు ఇలా ఎన్నో కార్యక్రమాలు నంద్యాల జిల్లాలో అగడాలు అధిగమించాయి. నూతనంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలో అనుక్షణం ఏదోఒక ప్రాంతంలో పలు ఘటనలకు సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నంద్యాల డిఎస్పీ కార్యాలయంలో సురేంద్ర అనే కానిస్టేబుల్‌ను అతిదారుణంగా వెంటాడి వేటాడి చంపిన రాత్రి 9.30 సమయంలో అతిదారుణంగా హత్యచేసిన సంఘటన తెలిసింది. ఈసంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచనలం రేపింది. ప్రధానం నంద్యాల పట్టణంలో రౌడీలదే రాజ్యంగా మారిందని ప్రజలు అరోపణలు చేస్తున్నారు. నంద్యాలకు ఒక ఘనమైన చరిత్ర ఉంది. నవనందుల గడ్డగా, దేశప్రధాని, రాష్ట్రపతి, స్వాతంత్ర్య సమరయోధులకు ఇక్కడ పురుడు పోసుకున్నాయి. ఇంత చరిత్ర కలిగిన నంద్యాల పట్టణంలో ప్రజలు శాంతియుతంగా జీవించే పరిస్థితి లేదు. అశాంతిపట్టణంగా మారింది. ఒకనోక దశలో ప్రశాంతానికి నిలయంగా ఉండేది. ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసిన ఘర్షణలు, మానభంగాలు, దొంగతనాలు, పలు అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయి. పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్ల కేసులు అధికసంఖ్యలో పోలీస్ రికార్డుల్లో స్పష్టంగా కనబడుతున్నాయి. దొంగలు దొంగతనం చేయడాని నంద్యాల జిల్లా పుట్టినిల్లుగా మారింది. అనేక దొంగతనాలు నంద్యాల ప్రాంతంలో జరిగాయి. ఇంటికి తాళం వేస్తే కన్నం వేస్తున్న దొంగలు. లాంగ్‌స్టాడింగ్ దొంగతనం ప్రాపర్టీ కేసుల్లో రికవరీ చేయడంలో వైఫల్యం చెందారు. దొంగతనాలు లక్షల్లో, బంగారం దోచుకెళ్లిపోయిన దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్య వైఖరిదోరణి కనిపిస్తోంది. నంద్యాల డిపిఓ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతన కేసులు వేల సంఖ్యలో రికవరీ పెండింగ్‌లు కంప్యూటర్‌లో దాగిఉన్నాయి. దొంగలబాధ్యులు పలుమార్లు పోలీస్‌స్టేషన్లకు వెళ్లి దొంగలించబడ్డ దొంగలను పట్టుకొని మాసొమ్మును మాకు ఇప్పిచాల్సిందిగా స్టేషన్‌లో కాకపోతే జిల్లా డిపిఓ అఫీసుల్లో పలు ఆర్జీలు స్పందన కార్యక్రమాలో నేరుగా జిల్లా ఎస్పీకి ఇస్తున్నట్లు బాధ్యుల నుంచి సమాచారం. ఇలా ఎన్నోసంఘటనలు జరుగుతున్నా నిఘా యంత్రాంగం ముందుగానే కనిపెట్టాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా నిఘా యంత్రాంగం పసిగట్టడంలో ఘోరం విఫలమయింది. నిఘా యంత్రాంగం ముందుగా జరిగే సంఘటనలు పసిగట్టి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారాన్ని ఇవ్వనున్నారు. నిఘా యంత్రాంగం తూతుమంత్రంగా అడప దడపా ఘటనలపై అధికారులకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. పోలీస్‌శాఖలో పలు విభాగాల్లో పటిష్టమైన ఎస్‌బి విభాగం ఒకటి. కాగ నిఘా యంత్రాంగం నిద్రావస్థలో మునిగితేలుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సురేంద్ర హత్య జరుగుతుందని సమాచారం ఉన్నప్పటికి పోలీస్‌శాఖపై పలువిమర్శలు ఎదుర్కొన్నాయి.

## సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

**ఆలూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నూతన పత్తికొండ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసులు మంత్రి గుమ్మనూరు జయరాంను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం



మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల్లో ప్రతిఒక్కరు అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉండాలన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు, ఆలూరు సిఐ ఈశ్వరయ్య, ఎస్ఐ రామానుజులు వున్నారు.

## తెలుగుకు.. గొడుగు..గిడుగు

- అచ్చ తెలుగు చిచ్చర పిడుగు..
- వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు..
- జనరంజక సాహిత్యం భాషకు ప్రాణం..
- నేడు తెలుగు భాష దినోత్సవం..గిడుగు జయంతి..



**కోసిగి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
"దేశ భాషలందు తెలుగు లెస్సా అన్నాడు ఓ మహాకవి.. తెలుగు భాషకు మూలం సంస్కృతం.. దాని నుండి పుట్టినదే తెలుగు.. అన్ని భాషల్లోకెల్లా తెలుగుభాష మాట్లాడడం అత్యంత కష్టతరమని చాలామంది మేధావులు ఒప్పుకున్న నిజం.. అయితే తెలుగు భాషకు అంతటి గుర్తింపు తెచ్చింది గిడుగు వెంకట రామ్మూర్తి"..
""ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాము.. కారణం గ్రాంధిక భాషను పండిత జన చెరనుంచి పామర జనులకు చేరువేసే దిశగా నిరంతరం అవిరళ కృషి చేసిన తెలుగు భాషోద్యమ స్ఫూర్తి దాత గిడుగు రామమూర్తి పంతులు.. ఈయన జయంతినే రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా గుర్తించింది"".. 
గిడుగు రామ్మూర్తి 1863 ఆగస్టు 29వ తేదీన శ్రీకాకుళం జిల్లా ముఖలింగం దగ్గరలో గల పర్వతాలపేట అనే గ్రామంలో జన్మించారు..అంత వరకు గ్రాంధిక భాషలో ఉన్న వచనం గిడుగు రామ్మూర్తి ద్వారా నిత్య వాడుక భాషలోకి తీసుకురాబడి తెలుగు భాష మాధుర్యం సామాన్య ప్రజానీకానికి చేరువ చేయబడింది.. తద్వారా పండిత జన సమూహాలకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకత, అర్హత కలిగిన ప్రతి వారి ముంగిటకు చేరింది.. 
తన తండ్రి వీరాజు రెవెన్యూ అధికారిగా పనిచేయడంతో రామ్మూర్తి 1875 వరకు ఆ ఊరిలోనే ప్రాథమిక విద్య సాగించాడు.

2లో

# వినాయక చవితికి ముస్తాబైన.. గణేష్ విగ్రహాలు

- పండుగ నాటికి మండపాలలో కొలువుదీరనున్న గణేషుడు
- గ్రామ గ్రామనా,వాడ వాడలా కొలువుదీరనున్న గణేష్ విగ్రహాలు
- బనగానపల్లెలో 20 ప్రాంతాల్లో గణేష్ మండపాలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:** హిందువులు ఎంతో భక్తిభావంతో అన్ని శుభకార్యాలలో మొదటి పూజ అందుకునే గణనాథుడి పుట్టిన రోజు వేడుకలను వినాయక చవితి రోజున ఎంతో ఘనంగా చేయడం ఆనవాయితీగా వస్తున్నా సాంప్రదాయం. పండుగ రోజున మండపాలలో గణేష్ విగ్రహాన్ని కూర్చోబెట్టి నవరాత్రుల పేరిట ఉత్సవాలు జరిపి ఘనంగా పూజలు చేసి నిమజ్జనం చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా అన్ని చోట్ల గణేష్ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించాలని గణేష్ ఉత్సవ కమిటీలు నిర్ణయించడంతో గణేష్ నవరాత్రులకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండేళ్లు వరుసగా కోవిడ్ ఆంక్షల కారణంగా నామమాత్రంగా ఉత్సవాలు జరుపుకున్నప్పటికి ఈ ఏడాది ఆంక్షలు తొలగిపోవడంతో ఈ ఏడాది ఈ పండుగ ఏర్పాట్లు జోరందుకుని మళ్లీ పూర్వకళ సంతరించుకుంది. రాష్ట్రమంతటా రెండేళ్లుగా అంతంతమాత్రంగా సాగిన ఉత్సవాలు ఈ సంవత్సరం మాత్రం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి చోట గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఉత్సవాల కోసం ఏడాది నుంచి పట్టణంలోని విగ్రహ తయారీదారులు 6అడుగుల నుంచి 12అడుగుల అందమైన వివిధ ఆకృతులతో ముస్తాబుచేసిన విగ్రహాలను తయారుచేసి ఇప్పటికే అమ్మకాలు సాగిస్తున్నారు. మండపం నిర్వాహకులు గణేష్ విగ్రహాలకు ఇప్పటికే అడ్వాన్సులు ఇచ్చి వారికి నచ్చి విగ్రహాలను బుకింగ్ చేసుకున్నారు. ఈ ఏడాది వీటి అమ్మకం ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఒక్కొక ్క విగ్రహం సైజును బట్టి రూ.10వేల నుంచి రూ.30వేలకు పైగానే ధరలు పలుకుతున్నాయి. మట్టి విగ్రహాలకు సైతం ఆదరణ పెరుగుతోంది. ఇళ్లల్లో పూజలు చేసేందుకు మట్టి విగ్రహాల పైనే మక్కువ చూపుతుండడంతో వీటిని తయారుచేయడంలో కూడా అమ్మకందారులు నిమగ్నమయ్యారు. పలు సంఘాల ఆధ్వర్యంలో కొన్ని చోట్ల పట్టణంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నారు. నిమజ్జనం రోజునా ట్రాఫిక్ నియమాలు పాటించాలని గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరని, విద్యుత్ శాఖ వారితో అనుమతులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మొత్తం మీద ఈ సంవత్సరం గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు కమిటీల నిర్వాహకులు సమాయత్తమవుతున్నారు.





# తెలుగుకు..గొడుగు..గిడుగు

**(మొదటి పేజీ తరువాయి)**

కాగా తండ్రి బదిలీపై చోడవరం వెళ్లిన తరువాత అక్కడే మరణించడంతో కాల క్రమేణ చదువును పూర్తి చేసుకుని పర్లాకిమిడి రాజావారి పాఠశాలలో కేవలం రూ.30ల జీతానికి ఉపాధ్యాయునిగా చేరారు.. అతనికి అప్పటికే తల్లి, ఇద్దరు అక్కా, చెల్లెళ్లు ఉన్నారు..అనంతరం ఈయన 1886లో ఎఫ్.ఎ, 1894లో బిఏ పూర్తి చేసారు..ఆ తరువాత రామమూర్తికి కళాశాలలో తరగతులు చెప్పే అవకాశం కలిగింది..ఇదిలా ఉండగా అడవుల్లో ఉండే వారికి చదువు చెప్పాలని కోరిక పుట్టింది.. దీంతో తెలుగు, సవరభాష రెండూ వచ్చిన వ్యవహారకర్తను ఇంట్లోనే పెట్టుకుని రామమూర్తి సవర భాషను నేర్చుకున్నారు.. అక్కడినుండి సవరభాషలో పలు పుస్తకాలు రాసి, సొంత ఖర్చులతో స్కూల్స్ స్థాపించి అధ్యాపకులను ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లిస్తూ సవర పిల్లలకు చదువులు చెప్పించేవారు.. ఈయన కృషిని గుర్తించి మద్రాసు ప్రభుత్వం 1913లో రామ్మూర్తికి 'రావుబహదూర్' బిరుదుతో సత్కరించింది.. ఆ తరువాత 1931లో ఇంగ్లీషులో సవరభాష వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాలను నిర్మించారు.. 1906 నుంచి 1940 వరకు దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు ఆయన తెలుగు భాషాభివృద్ధికి చేసిన అవిరళ కృషి అజరామరం.. తెలుగు అను పత్రిక ద్వారా వ్యవహారిక భాషపై ప్రచురించిన పలు శీర్షికలు, కథనాలు నేటికీ తెలుగు భాషా పరిరక్షణలో ప్రధాన భూమిక వహిస్తున్నాయి.. ప్రాచీన సంస్కృత భాష జాలం నుంచి విడివడి ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషపై పట్టు సాధించాలని, జాతి పటిష్టతలో వ్యవహారిక భాష ప్రధాన పాత్ర వహిస్తుందని వ్యవహారికోద్యమానికి రూపకల్పన చేసిన వారు గిడుగు రామ్మూర్తి పంతులు.. ఇలా తన మాతృభాష తెలుగుపై ఉన్న మక్కువతో గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు ఎనలేని గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి.. ఆదర్శ ప్రాయుడుగా నిలిచారు.. అటువంటి మహోన్నత వ్యక్తి, రచయిత గిడుగు 1940లో తుదిశ్వాస విడిచే వరకు తెలుగుభాష అభివృద్ధి కోసమే కలవరించాడు..కాగా గిడుగు రామ్మూర్తి పుట్టిన రోజును తెలుగు భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం జరుపుకోవడం ఆయనకు తెలుగు వారు ఇచ్చే జాతి గౌరవం..తెలుగు భాషను ప్రేమించి ఆరాధించే ప్రతి ఒక్కరి హృదయాల్లో గిడుగు రామ్మూర్తి చిరస్థాయిగా నిలిచిపోయారు.. ఇదిలా ఉండగా తండ్రికి తగ్గ తనయుడన్నట్లు రామ్మూర్తి కుమారుడు గిడుగు సీతాపతి మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ కళాప్రపూర్ణ బిరుదులు పొంది శభాష్ అనిపించుకున్నారు..

**సాహితీవేత్తల తెలుగు మమకారం:**

తెలుగు భాషలోని నుడికారాలు, సామెతలు, పర్యాయపదాలు ఒక్కటేమిటి తెలుగుతల్లి కీర్తిని, భాషా వైభవాన్ని తమ సాహితీ పటిమతో ఎందరో కవులు రచించి భాషాసేవలో పునీతులయ్యారు.. తెలుగు వారికి మొట్టమొదటి జ్ఞానపీఠ పురస్కారాన్ని అందించిన ప్రతిభాశాలి కళాప్రపూర్ణ విశ్వనాథ సత్యనారాయణ తన స్వరానికి నిచ్చెనలుగా తెలుగు భాషని విశిష్టతను, తెలుగు వ్యావహారిక పితామహుడు గిడుగు రామ్మూర్తి దేశభక్తి అంటే నా దృష్టిలో మాతృభాష మీద అభిమానమే అని, జాతిపిత గాంధీజీ దృష్టిలో మాతృ భాషలో విద్యనభ్యసించడం ద్వారా పరిపూర్ణత సాధించగలమంటూ.. వీరితో పాటు అరవింద్ ఘోష్, కొఠారి కమిషన్, విశ్వనాథ సత్య నారాయణ తన వేయి పడగలులో ధర్మారావు పాత్రద్వారా, పానుగంటి లక్ష్మీనరసింహారావు సాక్షి వ్యాసాల ద్వారా, పాయ్యారంతో సుబ్బారావు, మహాకవి జాషువాతో పాటు మార్క్ ట్వెన్ వంటి పాశ్చాత్యులు సైతం మాతృభాషా విశిష్టతను, తెలుగుభాష వైభవాన్ని తమదైన శైలిలో వివరించారు.. ఏ భాష పదాన్నయినా తనలో ఇముడ్చుకోగలిగిన ఉదార స్వభావి అయిన తెలుగు భాష పరిరక్షణలో కేవలం తెలుగు భాషా దినోత్సవం వేడుకలు మొక్కుబడిగా గాక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, సాహితీవేత్తలు, తల్లిదండ్రులు భాషాభిమానులు చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేసినప్పుడే తెలుగు భాషకు పునర్వైభవం పరిఢవిల్లగలదు..

**తియ్యనైనది తెలుగుభాష:**

తెలుగు అమ్మలాంటి కమ్మనైన పదం.. మనిషి తన మనసులోని భావాలను, ఆలోచనలను వ్యక్తీకరించే జీవన భాష.. అటువంటి అనేక రకాలైన భాషలలో మధురమైన తెలుగు భాష ప్రత్యేకతే వేరు.. అదే విధంగా తెలుగుతల్లి రూపం, జాతి ఔన్నత్యానికి, భాష సంపదకు దోహదం.. అమ్మకున్న విలువైనది అనిలలో లేదు.. తెలుగుభాష తియ్యదనం తేనెకైనా రాదు అంటూ ఎన్నో కలలు తెలుగు మాధుర్యాన్ని చవి చూపించాయి.. సాహిత్య సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలు దేశ భాషలందు తెలుగులెస్స అని, వెనీస్ వర్తకుడు నికోలో డికాంటే తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా అభివర్ణిస్తూ చేసిన కీర్తి ప్రశంసలు తెలుగు తల్లి సిగలో నెలవంకలై ఏ నాటికీ అలా రారుతూనే ఉంటాయి. ఇక భారతదేశంలోని ప్రాంతీయ భాషలలో తెలుగు మాతృభాషగా మొదటి స్థానంలోనూ, ప్రపంచంలోని అత్యధికంగా ప్రజలు మాట్లాడే ప్రధాన భాషల్లో 15వ స్థానంలోను అలరారుతున్నది.. దేశంలోని ఆరు ప్రాచీన భాషలైన సంస్కృతం, తమిళంతో పాటు భారత ప్రభుత్వం 2008అక్టోబర్31న తెలుగును ప్రాచీనమైన భాషగా గుర్తించింది..తెలుగు భాష అవశ్యకతను ప్రతి ఒక్కరికి చాటి చెప్పాలనే ఉద్దే శ్యంతో ఏర్పడినదే తెలుగు భాష దినోత్సవం..వీరిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి రచయిత, కవి, తెలుగు అభిమాని తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేయాలి..

## ఉద్యోగ, ఉపాధ్యాయుల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోకూడదు

**ఆదోనిటౌన్, ఆగస్టు28, ప్రభాతవార్త ;** వజ్రోత్సవాలు జరుపుకున్న అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చినవాగ్ధానాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ప్రభుత్వ భాగస్వాములైన ఉద్యోగ, ఉపాధ్యాయులు గుర్తు చేస్తున్నారనీ, వారిని అనేక ఇబ్బందులకు గురి చేసి విశ్వాసాన్ని కోల్పోకూడదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, వారి కుటుంబాలు కేవలం ఓపీఎస్‌ను మాత్రమే కోరుకుంటున్నాయని, జీపీఎస్‌ను అంగీకరించే పరిస్థితులు అస్సలు లేవని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు మంజూరు చేయాలి

**బండిఆత్మకూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు 11 నెలల నుంచి కొంత మందికి, 9 నెలల నుంచి కొంతమందికి వేతనాలు మంజూరు చేయలేదని వారు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ నాయకులు పుల్లయ్య, వెంకటరాముడు అధ్యక్షత సమావేశం అయ్యారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు రత్నమయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు మంజూరుకాక గ్రామాలలో పస్తులుంటూ గ్రామీణ ప్రజలకు సేవలు చేస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగభద్రత, రాజకీయ వేదింపులు, అక్రమ తొలగింపులు అపాలని జిఓనం. 680ని అమలుచేయాలని వారు కోరారు. వేతనాలు మంజూరు చేయని పక్షంలో మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులుగా పుల్లయ్య, కార్యదర్శిగా వెంకటరాముడు 9 మందికి సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు మహేష్, కాదయ్య, మంగమ్మ, నాగపుల్లమ్మ, బాలరాజు, శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

## సమాచారహక్కు దుర్వినియోగం చేశారని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సస్పెన్షన్

**– జిల్లాలో నేటికి 24 మంది ఉపాధ్యాయుల సస్పెన్షన్‌కు గురయ్యారు**

**నంద్యాల విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో విద్యాశాఖ పనితీరు అస్తవ్యస్తంగా మారుతుంది. ఉపాధ్యాయులు, అధికారులు పరస్పర అరోపణలతో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారన్న అరోపణపై ప్రభాతవార్త ఆదివారం విద్యాశాఖలో వింతపోకడలు అనే శీర్షికతో ఒకథనాన్ని ప్రచురించింది. దీనిపై రాష్ట్ర అధికారులు విద్యాశాఖ అధికారులను వివరణ అడిగారు. ఇంతో జిల్లాలో సమాచారహక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తు అధికారులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్న అరోపణలపై జిల్లా బహుజన టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్‌ను ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు వివిధ కారణాలతో 24 మంది ఉపాధ్యాయులు సస్పెన్షన్ కావడం విద్యాశాఖలో గందరగోళానికి గురయింది. సస్పెన్షన్‌కు గురైన వారి స్థానాలు ఖాళీగా ఉండడంతో విద్యాబోధన కుంటుపడుతూ ఉంది. విద్యార్థుల చదువులకు అటంకాలు కలుగుతున్నాయి. గత ఏప్రిల్‌లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మాస్‌కాపీయింగ్ పాల్పడ్డారన్న అరోపణలపై 19 మంది ఉపాధ్యాయులను కొలిమిగుండ్ల, నందికొట్కూరు ప్రాంతాలకు వారిని సస్పెండ్ చేశారు. ఇటీవల కాలంలో కర్నూలు బి క్యాంపు స్కూలో పనిచేస్తున్న ఆనంద్ అనే ఉపాధ్యాయున్ని డిఇఓ విజిట్‌కు వెళ్లినప్పుడు పోటోలు తీశారనే అరోపణపై సస్పెండ్ చేశారు. కొరటమద్ది యూపి పాఠశాలలో వివిధ కారణాలతో అక్కడ పనిచేస్తున్న హిందీపండిట్ నాగ సుందరిని సస్పెండ్ చేశారు. మద్దూరు ఉన్నత పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న అరోపణలో ఒక ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేసి మరోక ఉపాధ్యాయున్ని వేరే ప్రాంతానికి డిప్యూటేషన్ వేశారు. కొద్దికాలం క్రితం సస్పెండ్ అయిన ఉపాధ్యాయున్ని తిరిగి మరోచోకు డిప్యూటేషన్‌పై నియమించారు. డోన్ ప్రాంతానికి చెందిన ఓ ఉపాధ్యాయున్ని అధికారులు సస్పెండ్ చేశారు. అదోని ఏరియాలో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేశారు. చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం తగదని మేధావి వర్గం అభిప్రాయ పడుతుంది. ఏప్రిల్‌లో సస్పెండ్ అయిన ఉపాధ్యాయులను నేటికి వారి సస్పెన్షన్‌ను ఎత్తివేయకపోవడం వారి కుటుంబాలు మానసికంగా నలిగిపోతున్నామని బాధిత కుటుంబాల మహిళలు వాపోతున్నారు. అధికారులు తప్పులు చేసినప్పటికి పై అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లాలో విద్యాశాఖ పరిస్థితిని మార్చేందుకు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సస్పెండ్ అయిన ఉద్యోగుల స్థానాల్లో మరోకరిని నియమించి విద్యాబోధన కుంటుపడకుండా సబ్జెక్టులను బోధించి విద్యార్థులకు మేలు కలిగే చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లాలో 8 మంది ఎంఇఓల నియామకం

**నంద్యాల విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** విద్యాప్రమాణాలు పెంచేందుకు ఉన్నతవిద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల బలోపేతం కోసం, అకస్మిక తనిఖీల కోసం 8 మంది ఎంఇఓలను రెగ్యులర్‌గా నియమించారు. నంద్యాల జిల్లాలోని గడివేముల మండలంకు నంద్యాల బాలికల పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణను, శిరివెళ్ల ఎంఇఓగా చాపిరేవులలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న శంకర్ ప్రసాద్‌ను, కోవెలకుంట్ల ఎంఇఓగా అదే గ్రామంలో హైస్కూల్‌లో పనిచేస్తున్న తిమ్మారెడ్డిని, సంజామల ఎంఇఓగా అదేగ్రామంలో పనిచేస్తున్న హైస్కూల్ హెచ్‌ఎం నాగరాజును, బండిఆత్మకూరు ఎంఇఓగా బైర్లూటి హైస్కూల్‌లో పనిచేస్తున్న కరిముల్లాను, రుద్రవరం ఎంఇఓగా ఆళ్లగడ్డ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డిని, జూపాడు బంగ్లా ఎంఇఓగా కోణిదేల జిల్లాపరిషత్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న హనుమంతరావును, కొలిమిగుండ్ల ఎంఇఓగా పాణ్యం హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తున్న బాషను నియమిస్తు కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎంవి కృష్ణారెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని అధికారులందరు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

## కర్నూలులో జాతీయ కవయిత్రుల సమ్మేళనం

**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** కర్నూలు కేంద్రంగా జనతా ఫౌండేష్ అధ్వర్యంలో సెప్టెంబర్ 28న జాతీయస్థాయి కవయిత్రుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2018లో ప్రారంభించిన జాతీయ కవయిత్రుల సమ్మేళనం ప్రతి సంవత్సరం తప్పకుండా సెప్టెంబర్ 28న కర్నూలులో నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన కవయిత్రులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, పాండిచేరి, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలువురు కవయిత్రులు ఈసమ్మేళనంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాల్గొనదలిచిన కవయిత్రులు 9440228999కు వాట్సాప్ చేసి పేర్లు సెప్టెంబర్ 5 తేదిల్లోగా నమోదుచేసుకోవాలన్నారు.

## ఉమ్మడి సీనియార్టికి ప్రభుత్వం తిలోదకాలు

**– జడ్పీ హెచ్‌ఎంలకు కూడ ఎంఇఓ పోస్టులు ఇవ్వాలి : ఎస్టీయు డిమాండ్**

**నంద్యాల హోస్పటల్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** విద్యాశాఖలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఉమ్మడి సీనియార్టీ ప్రకారం జడ్పీలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులకు ఎంఇఓ పోస్టులు ఇవ్వాలనే నిబంధన రాష్ట్రపతి ఉత్తర్వుల్లో ఉన్నాయని అవి ఉల్లంఘించి ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు మాత్రమే ఎంఇఓ పోస్టులు ఇవ్వడం సమంజసం కాదని ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇవి గోపాలకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్‌లు తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్టీయు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1975 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు 2017లో సవరణ చేయబడ్డాయని అందుకు సంబంధించిన జిఓనం.87ను 2017లో గజిట్ అఫ్ ఇండియాలో ప్రచురించారని తెలిపారు. ఈమేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు మూడవ షెడ్యూల్‌లోని పోస్టులను జోనల్‌క్యాడర్ పోస్టులుగా గుర్తిస్తు జిఓనం.72ను ప్రభుత్వం ఉత్తర్వును విడుదల చేసిందన్నారు. వీటిపై గౌరవ న్యాయస్థానంలో విచారణలో ఉంది. ఈపరిస్థితుల్లో ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులను కేవలం ప్రభుత్వ హెచ్‌ఎంలను మాత్రమే నియమించడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఇఓ పోస్టులను రద్దుచేసి తిరిగి ఉమ్మడి సీనియార్టీ ప్రకారం ఎంఇఓలను, డిప్యూటి పోస్టులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, సుబ్బయ్య, శివరామప్రసాద్, నాగేశ్వర్‌రెడ్డి, గంగుల శ్రీనివాసరెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాసులు, నాగరాజు, రామకృష్ణహేగ్డే తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అసరా మానవత



**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** అపద పొంచి ఉన్నా, నిరాధరణకు గురైనా.. ఒకమనిషి సమాజంలో తోటి మనిషికి ఎలాంటి విపత్తు సంబవించిన అన్ని విషయాలలో మేమున్నామంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా అక్కన చేర్చుకొని అదరించేదే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అని మానవతా స్వచ్ఛందసేవా సంస్థ అడ్వజరీ బోర్డు చైర్మన్ నరసింహారెడ్డి తెలిపారు. సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలలో భాగంగా శాంతిరథాలు, బాడీ ఫ్రీజర్ బాక్సులు, రక్తదాన సహాయం, పర్యావరణ పరిరక్షణ, అత్యవసర సమయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అంతేకాకుండా ఉచిత వైదయశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు అందజేయుట, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రొత్సాహం అందించుట విద్యార్థులకు నైతిక విలువలను బోధించుట విద్యార్థులకు అత్మవిశ్వాసం పెంపొందించుటకు కరాటే, తైక్వాండో పోటీలు, శిక్షణ తదితర కార్యక్రమాలు చేపట్టడం సంతోషధాయకమన్నారు. సంస్థ జిల్లా కన్వీనర్ మనోహార్‌రెడ్డి మట్లాడుతూ నగరంలో ఎప్పుడు ఏ అవసరమున్నా స్పందించడానికి మేమున్నామని ఆయన తెలిపారు. మమత స్వచ్ఛంద సేవా సంస్థలో ఉన్న సభ్యులందరు ప్రతి పని తామ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సినిమా యాక్టర్ మీనాక్షిరెడ్డి, కమిటీ చైర్మన్ శేషయ్య, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద చేపలను వదలి చిన్నచేపలను పట్టారు..

**(మొదటి పేజీ తరువాయి)**

ఏడాది కాలంలో విధులకు రానప్పటికి సచివాలయ ఉద్యోగులకు ముందుగా జీతాలపై మేనేజర్ సంతకం, అసిస్టెంట్ కమిషనర్ సంతకాలు లేకుండానే కమిషనర్ సంతకాలు పెట్టి జీతాల బిల్లులు పాస్ చేయించారు. అయితే విషయం తెలుసుకున్న కమిషనర్ ఆ నిధులను తిరిగి ప్రభుత్వానికి జమచేశారు. కానీ ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కూడ సస్పెండ్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం విచారణ చేసి నిజమైన దోషులను శిక్షించాలని మున్సిపాలిటీలో పట్టణ ప్రణాళిక విభాగంలో జరిగిన 14శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును స్వాహాచేసిన అధికారులపై చర్యలు తీసుకొని ఆ సొమ్మును మున్సిపాలిటీకి జమచేసేవిధంగా అధికారులు చూడాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం కార్యనిర్వహణాధికారి.. పాలనకు ఏడాది..!

**(మొదటి పేజీ తరువాయి)** ఆలయ ప్రాంగణంలో నాగుల కట్ట ప్రాంతం మరియు శ్రీస్వామివారి యాగశాల ప్రాంతంలో దాతల సహకారంతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో గ్రానేట్ బండపరుపు,ఆలయ ఈశాన్యబాగంలో పుష్కరిణీ యందు నీరాజన మండప నిర్మాణ పనులు సుమారు రూ.50 లక్షల వ్యయంతో దాత సహకారంతో పనులు వేగవంతమౌతున్నాయి. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో యల్.ఇ.డి ప్రదర్శన యూనిట్లు,ప్రాచీన కట్టడాల పరిరక్షణలో బాగంగా దేవస్థానం పంచమఠాల పునరుద్ధరణ పనుల వేగవంతం,ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు,దర్శనానంతరం భక్తులు సేద తీరేందుకు మరియు క్షేత్ర సుందరీకరణ చర్యలలో బాగంగా ఆలయ మాడవీదులు అబివృద్ధి,ఆలయ పశ్చిమమాడవీదిలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఈ గ్యాలరీ పనుల చేపట్టడం,వసతి సౌకర్యాల కల్పనలో భాగంగా 224 గదుల సముదాయంగా గణేష్‌సదన్ నిర్మాణపు పనుల వేగవంతం,హుండి రాబడి పెంపుదలకు చర్యలు,దేవస్థానం ఆదినంలో ఏర్పాటు చేసిన శ్రీశైలం టీవి ద్వార రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా కర్ణాటక,మహరాష్ట్రాలలో కూడా ఈ ప్రసారాలను అందుబాటులోకి తీసుకురావడం, పరిపాలనాంశాలలో పారదర్శకత ఉండే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారిస్థాయిలో సహాయకార్య నిర్వహణాదికారి మొదలుకోని పోరుగు సేవల సిబ్బంది వరకు అంతర్గత బదిలీలు నిర్వహించడం,క్షేత్రంలో గల శాశ్వత దుఖాణాల మెండి బకాయిలను బారి స్థాయిలో దేవస్థాన ఆదాయంకు సమకుర్చడం, లలితాంబిక దుఖాణాల కేటాయింపులపై న్యాయస్థానం తీర్పును గౌవరవిస్తు దుఖాణా కేటాయింపులు జరపడం,తదితర అంశాలపై సాక్ష్యత్తు శ్రీస్వామిఅమ్మవార్ల అశీర్వదంతో తమ సంకల్పానికి సడలింపు లేకుండా దీక్షతో ముందుకు సాగడం జరిగింది.అనాతి కాలంలోనే క్షేత్రంలోని భక్తుల ఆద్యాత్మిక బావాలను చూరగోంటు ముందుకు సాగినందుకు భక్తుల మన్ననలు,క్షేత్ర అదికారుల,క్షేత్రవాసుల మన్ననలకు చేరువగా తమ విధినిర్వహణా చేయడంపై ప్రశంసలు అందుకోవడం,ఆ స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రునిగా నిలవడం గర్వించదగ్గ విషయం.

## రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు

**నంద్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్త:** జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా నంద్యాల, కర్నూలు జిల్లాల వారిగా రాష్ట్రస్థాయి చదరంగ ఎంపిక పోటీలను నంద్యాలలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం క్రీడామేధాశక్తిని పెంపొందిస్తుందని రామకృష్ణ విద్యాసంస్థల డైరెక్టర్ హేమంతరెడ్డి పేర్కొన్నారు.గౌరవాధ్యక్షులు డా.జి.రవికృష్ణరెడ్డి, చదరంగం సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, చెస్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనిష్‌లు మాట్లాడారు. జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు బాలబాలికలు అండర్-6, 8, 10, 12, 14, 16 పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. చదరంగం పోటీల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు మేధాశక్తితో పాటు గణిత పరిజ్ఞానం పెరిగి వారికి జీవితంలో ఒడుదుడుకులు ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై జ్ఞానం పెరుగుతుందని వారు పేర్కొన్నారు.ఇమామ్ ఉశేన్, సుజాత పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేస్తే అందోళనలు ఉండవు

**నంద్యాల విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేస్తు కక్షసాధింపు దోరణి విడనాడితే ప్రభుత్వానికే మంచిదని ఎంఇఓల విషయంలో ప్రభుత్వం ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడం సబబుకాదని ఎపిటిఎఫ్ 1938 రాష్ట్రకార్యదర్శి నగిరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎపీటిఎఫ్ కార్యాలయంలో ప్రధానకార్యదర్శి సాంబశివుడు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఎంఇఓలుగా ఇస్తు ఉత్వర్వులు జారీచేయడం తగదన్నారు. ఉమ్మడి సర్వీసు నిబంధనలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీచేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర హైకోర్టులో కేసు విచారణ జరుగుతుండగానే పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ ప్రక్రియను వెంటనే రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకోసం ఎంతకాలమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేది వరకు ఉపాధ్యాయులకు ఎటువంటి సెలవులు పెట్టుకోరాదని అంక్షలు ఇస్తున ఉత్తర్వులు ఇవ్వడం దుర్గార్మమైన చర్య అని గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి చర్యలు చేపట్టలేదనా న్నరు. ఇది సెలవు నిబంధనలకు విరుద్ధమని వాటిని కాలరాయడమే ప్రభుత్వ ధ్యేయంగా భావిస్తున్నామన్నారు. ఉద్యమాలను అణగతొక్కితే ఉపాధ్యాయులు మరింత ఉద్యమిస్తారని ప్రభుత్వానికి తగిన సమయంలో గుణపాఠం చెబుతామని వారు పేర్కొన్నారు. ఎంఇఓల ఉత్తర్వులను రద్దుచేయాలని వారుడిమాండ్ చేశారు. సమావేశంలో పుల్లయ్య, మానపాటి రవి, పవన్‌కుమార్, మునిస్వామి, జయరాం, నగిరి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వెంకటరమణ, రవికుమార్, మాబుబూబాష, గురవయ్య, రామాంజనేయులు, బాలవెంకటేశ్వరుల , అబ్దుల్‌రఫ్,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్‌కు సొంత భవనాలు, కల్పించాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు28, ప్రభాతవార్త :**

ప్రభుత్వ హాస్టల్‌కు సొంత భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమలేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఖాదర్, హాస్టల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు కూడా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ హాస్టల్ కమిటీ నాయకులు హనుమంతు, సిద్ధు, ఉదయ్, నాగేంద్ర, జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా మల్లన్న పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 28,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్ల పల్లకీ ఉత్సవం కమనీయంగా సాగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో(సర్కారిసేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## గ్రామ,వార్డు వాలంటీర్ల ఎంపికకు నోటిఫికేషన్

**కర్నూలు జిల్లా పరిషత్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** జిల్లాలో ఖాళీగా ఉన్న వివిధ గ్రామ, వార్డు వాలటీర్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు కర్నూలు జిల్లా పరిషత్ సిఇఒ జి.నాసర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించే వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, నవరత్నాలను ప్రజలకు చేరువ చేసేందుకు బాధ్యతగా నిర్వర్తించేందుకు ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 198 గ్రామ, 134 వార్డు వాలంటీర్లుగా మొత్తం 332 ఖాళీల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 29న నోటిఫికేషన్ విడుదల, 30 నుండి సెప్టెంబర్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 3న దరఖాస్తుల పరిశీలన, 5న మౌకిక పరీక్ష, 6న ఎంపికైన వారి వివరాలు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.

## శ్మశానవాటికలో సమస్యలను పరిష్కరించాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రెడ్డిపోగు విజయ్‌కుమార్ మాదిగ**

**కర్నూలురూరల్,ఆగస్టు28,ప్రభాతవార్త:** కర్నూలు మండలం దిగువపాడు గ్రామంలో శ్మశానవాటిక ముళ్లపొదలతో నిండిపోయిందని,ప్రహరిగోడ లేనందున అపరిశుభ్రంగా ఉందని అలాగే శ్మశానంలో నీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రెడ్డిపోగు విజయ్‌కుమార్ మాదిగ ఆదివారం దిగువపాడు గ్రామానికి విచ్చేసిన కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌ను కలిసి శ్మశానవాటికలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా రెడ్డిపోగు విజయ్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ గతంలో ఈ సమస్య గురించి స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని మండలస్థాయి అధికారులకు తెలియజేయాలని చెప్పారు.దీంతో నేను కర్నూలు మండల ఎంపిడివోను,గ్రామ పంచాయతీ అధికారులను ఈ సమస్య గురించి అడుగాగ వారు ఎన్ఆర్‌జీఎస్‌లో నిధులులేవని అలాగే గ్రామ పంచాయతీలో నిధులులేవని నాకు చెప్పారన్నారు.కావునా ఎమ్మెల్యే దిగువపాడు గ్రామంలో ఉన్న శ్మశానవాటికకు ప్రహరిగోడ నిర్మాణం,బోరింగ్ సదుపాయం,ముళ్లపొదల తొలగింపునకు ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయించాలని నేను ఆయనను కోరానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్. మధుబాబు,సుంకన్న,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు స్వతహాగా జీవించాడానికి కుట్టు మిషనలు పంపిణీ

**కోవెలకు ంట్ల,అగస్టు 28,ప్రభాతవార్త :** జీవితములు బాలికలు స్వతహా జీవించడానికి కుట్టు మిషనలు పంపిణీ చేశామని చైల్డుఫండ్ కోఅర్డినేటరు ఖాదరుబాషా చెప్పారు. స్థానిక చైల్డుఫండ్ కారా ్యలయమంలో దత్తత గ్రామాలైన ముదిగేడు, కమలపురి,కొత్తపేట, పెద్దకొపెర్ల, అమడాల, వెలగటూరు,కోవెలకుంట్ల గ్రామాల్లో ఉన్న దత్తత బాలిబాలికలుకు 22మంది విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లు అలాగే మరో 10మంది బాలికలకు కట్టు మిషనలు ఉచితంగా అందించామని చెప్పారు. వీటిని ద్వారా బాలికలు తమ వృత్తి నైపుణ్యముతో జీవితములో ఒకరిపై అదారపడకుండా సొంతంగా బ్రతకడానికి అవకాశము కలుగుతుందని చెప్పారు. ప్రస్తుతము సమాజములో స్త్రీల జీవితాలకు ఎక్కడ రక్షణ లేదని అందుకు కుట్టు మిసన్ నేర్చుకుంటే వారి బ్రతుకు వారు జీవించడానిఇక అవకాశము కలుగుతుందని చెప్పారు.

## విద్యుత్ స్థంబాల రూపములో పొంచి ఉన్న ప్రమాదము

**బిజినవేముల(కోవెలకుంట్ల), అగస్టు 28,ప్రభాతవార్త :** సహజంగా ప్రమాదాలు అనుకోకండా వస్తాయి కాని ఇక్కడ వస్తాయని తెలుపుతున్నా,వాటిని గురించి పట్టించుకోక పోవడము కడువిచారకరము అలాంటి సంఘటన బిజినవేములు గ్రామంలో ప్రమాదము జరుగబోతుందని తెలిసి కూడా విద్యుత్ అదికారులు పట్టించుకోవడము లేదని మండల వైసిపి పార్టి అద్యక్షులు బిజినవేములు ఉపసర్పంచు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి అంటున్నారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని బిజినవేములు గ్రామంలో వీదులో ఏర్పాటు చేసిన 8 విద్యుత్ స్థంబాలు ఏ క్షణంలో కూలుతాయో ఏ గ్రామాదము ముంచుకోస్తుందో అనే భయం ఇక్కడి గ్రామస్తులో నెలకోని ఉంది.ఈవిషయాలు అ శాఖ అదికారులు దృష్టికి పలుమార్లు తెచ్చామని కాని వారు పట్టించుకోవడము లేదనిఅరోపించారు. గత మండల సరవ్వసభ్య సమావేశము సాక్షాత్తు యంయల్ఏ కాటసాని రామిరెడ్డి సమక్షంలో ఈ విషయాని చెప్పారు. అయితే మరో మండల సర్వసభ్య సమావేశము ఈ నెల 27వ తేదిన జరిగింది.మూడు నెల క్రితము విశయము చెప్పిశోద్యము చూస్తున్నారని చెప్పారు. అయితే ప్రమాదము జరుగ బోతుందని చెప్పి పట్టించుకోలేదు.అంటే ప్రమాదము జరిగితే తప్ప వారు రారు?అనే సందేహము కలుగుతుందని చెప్పారు.అయితే ఏదైన జరుగకూడనిది జరిగితే దానికి అ శాఖనే బాద్యత వహించాల్సి వస్తుందని అయన వాపోయారు.

## ఏకగ్రీవంగా విఆర్‌ఏల మండల సంఘం ఎన్నిక

**జూపాడుబంగ్లా , ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని పార్కులో ఆదివారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సమీక్షా సమావేశంలో మండల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ఎన్.ఆంజనేయులు, మండలాధ్యక్షునిగా ఎం.రమణ, ఉపాధ్యాక్షునిగా టి.వీరన్న,కార్యదర్శిగా ఎన్.భార్గవ నాయుడు,సహాయ కార్యదర్శిగా శీలార్ సాహెబ్ కోశాధికారిగా టి.ఖాశీమ్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా విఆర్‌ఏల సంఘం ఆదేశాల మేరకు రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కమీటికి సహకరించిన ప్రతి ఒక్కరికి మండలాధ్యక్షుడు రమణ కృతజ్ఞతలు తెలిపారు.

## థైరాయిడ్ సమస్యకు హోమియోతో శాశ్వత పరిష్కారం..



**కర్నూలు జిల్లా పరిషత్, ఆగస్టు 28,ప్రభాతవార్త :** సీతాకోక చిలుక ఆకారంలో ఉండే థైరాయిడ్ గ్రంథి శరీరంలో మెడ ముందు భాగంలో ఉంటుది.థైరాయిడ్ గ్రంధికి కుడి ఎడమ భాగాలుంటాయి. ఈ రెండు భాగాలను ఇస్తమస్ అనే భాగం కలుపుతుంది.ఇది థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చే స్తుంది. ఈ హార్మోన్లు రక్త ప్రవాహంలో కలిసి శారీరక ఎదుగుదలకు మరియు వివిధ జీవ క్రియలను నిర్వహిస్తాయి. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పిత్తి ఎక్కువైనా లేక తక్కువైనా అదిసమస్యగా మారుతుంది. వీటి అసమతుల్యత వల్ల హైపో థైరాయిడ్ హైపర్ థైరాయిడ్ గాయిటర్ అనే దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయి.

**హైపోథైరాయిడిజమ్ :** ఇది సర్వసాధారణంగా కనిపించే థైరాయిడ్ సమస్య. థైరాయిడ్ హార్మోన్లు తక్కువ మోదాదులోఉత్పత్తి కావడం వల్ల వసు ంది. ఏ వయసు ్సలో వారికైనా రావచ్చు.

**హైపోథైరాయిడిజమ్‌ను ఎలా గుర్తించాలి, లక్షణాలు ఎలా ఉంటాయి :** చిన్న పిల్లల్లో : మానసిక, శారీరక ఎదుగుదల లేకపోవడం, అధిక బరువు ఉండటం.యుక్త వయస్సులో : జుట్టు రాలడం, అతి నీరసం, నిద్ర ఎక్కువగా ఉండటం,నెల సరి సమస్యలు, నెలసరి ఆరంభం కాకపోవడం.

**మధ్య వయుస్సులో :** చర్మం, జుట్టు పొడిబారడం సంతానలేమి, కాళ్ల వాపు రావడం.

**పెద్ద వయస్సులో :** కొలెస్ట్రాల్ పెరగడం కాలేయంలో కొవ్వు పేరుకొని పోవడం, నాడి తక్కువగా కొట్టుకోవడం, రక్తపోటు అధికం కావడం, గుండె సంబంధవ్యాధులు రావడం, మానసిక ఆలోచన, దేనిమీద ఆసక్తి లేకపోవడం, వంటివి కనిపిస్తాయి.

**హైపర్ థైరియిడిజమ్ :** శరీరంలో థైరాయిడ్ హార్మోన్లు అవసరానికి మించి ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతుండడాన్ని హైపర్ థైరాయిడిజన్ అంటారు. ఏ వయస్సు వారికైనా రావచ్చు. కాకపోతే 20-40 సం॥మధ్య వయస్సు వారిలో కనిపిస్తుంది. **లక్షణాలు:** ఆహారం సరైన మోతాదులో తీసుకున్నా బరువు తగ్గటం, నిద్రలేమి, గుండెదడ, వేడిని తట్టుకోలేకపోవడం అధికంగా చెమట పట్టడం, చిరాకు, అస్థిమితం, విరేచనాలు, చేతులు వణకడం, నీరసం, స్త్రీలలో నెలసరి సమస్యలు.

**గాయిటర్ :** గొంతు క్రింద ఉండే థైరాయిడ్ గ్రంధి అసహజంగా వాపుకు గురి అవడాన్ని 'గాయిటర్' అంటారు. ఇది ముఖ్యంగా అయోడిన్ లోపం వల్ల వస్తుంది. ఇది హైపోథైరాయిడ్ మరియు హైపర్ థైరాయిడిజమ్ సమస్యలతో కూడుకొని ఉండవచ్చు. కొన్ని సార్లు థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థితిలో ఉన్నప్పటికి గాయిటర్ ఉండవచ్చు.

**లక్షణాలు :** గొంతు క్రింద వాపు పరిమాణం ఎక్కువగా ఉంటే శ్వాసనాళం, ఆహార నాళం పైన ఒత్తిడి పెరిగి ఆహారం మింగడానికి కష్టంగా ఉండడం స్వరంలో మార్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయి.

**లైఫ్ హోమియో వైద్యం :** ప్రస్తుత పరిస్థితుల్లో మానవుడి జీవన విధానం వల్ల మరియు అధిక మానసిక ఒత్తిడికి గురి కావడంవల్ల, ఎక్కువ శాతం థైరాయిడ్ బారిన పడటం జరుగుతుంది. థైరాయిడ్ సమస్యలకు జీవితకాలం మందులే వాడే పని లేకుండా ఈ సమస్య స్థితిగతులకు అనుగుణమైన హోమియోపతి వైద్యం అందించడం దావ్వరా థైరాయిడ్ సమస్యలకు శాశ్వత నయం చేయవచ్చు.

**నా పేరు సుమలత :** చాలా కాలంగా థైరాయిడ్ సమస్యతో బాధపడుతుండేదాన్ని. ఇతర మందులు ఎన్ని వాడినా ప్రయోజనం లేదు. నా మిత్రులు సలహా మేరకు లైఫ్ హోమియోపతితో థైరాయిడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుందని తెలుసుకుని డా.శిరిషారెడ్డి గారిని సంప్రదించాను. అక్కడ మేడ్ ఇచ్చిన మందులతో నా థైరాయిడ్ సమస్య పూర్తిగా తగ్గిపోయి నేను చాలా సంతోషంగాఉన్నాను. థ్యాంక్స్ టు లైఫ్ హోమియోపతి, సెల: 8897209010.మరిన్ని వివరాలకు డోర్ నెంబర్ 40-305, రెడ్డి టవర్స్, భాగ్యనగర్, మౌర్యఇన్ రోడ్,కర్నూలు. సెల్ : 9951000050, 9030708080.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు

**- జాతీయ రహదారుల పై రాంగ్ రూట్‌లో వెళ్లవద్దు : జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్**



**కర్నూలుక్రైం, ఆగస్టు28, ప్రభాతవార్త:** వాహనదారులు తమ భద్రతకు పోలీసుల సూచనలు పాటిస్తూ గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు నష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీస్ యంత్రాగం సమిష్ఠి కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్దార్ధ కౌశల్ పేర్కొన్నారు.గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు తీసుకున్న చర్యల వివరాలు వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారి పై 266 కేసులు,హెల్మెంట్ ధరించకుండా ద్విచక్రవాహనాలు నడిపినందుకు 984కేసులు,మైనర్ల బాలురులు వాహనాలు నడిపిందుకు 5కేసులు,రాంగ్‌రూట్ 672కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపినందుకు 104,జంపింగ్ సిగ్నల్ 4కేసులు,ఎలాంటి రికార్డులు,పత్రాలు లేకుండా వాహనాలు నడిపినం దుకు 332కేసులు,సీటు బెల్ట్ ధరించకుండా కారు,జీపు తదితర వాటిని నడిపినందుకు 24కేసులు,అతివేగంగా వెళ్లిన వాహనాల పై 641 కేసులు, ఓవర్ లోడ్ 55కేసులు,ట్రిబుల్ రైడింగ్ 279కేసులు,రాంగ్ పార్కింగ్ 272కేసులు,ఫోర్ వీలర్ 402కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ 6కేసులు ఈ కేసుల వారికి కోర్టు ద్వారా 3రోజుల నుంచి 10 రోజుల వరకు జైలు శిక్ష విధించడం జరిగింద న్నారు. నంబర్ ప్లేట్ లేని 75వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.మొత్తం రూ.6లక్షలు ఈ చలానాలు పెండింగ్‌లో ఉన్నాయని ఈ వారంలో రూ.7.92లక్షల ఈ చలానాలకు గాను రూ.21, 26,125లు వసూళ్లు చేసినట్లు తెలిపారు.జిల్లా మొత్తంలో 34బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించామన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచడం పేదలపై భారమే

**నందికొట్కూరు,ఆగష్టు 28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం పేద మధ్యతరగతి ప్రజలపై భారం వేయడమేనని సి.పి.యం.నాయకులు విమర్శించారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన విద్యుత్ పోరాటంలో మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా పక్కీర్‌సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో బాస్కర్‌రెడ్డి మాట్లాడుతు వైకాపా ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో పేదలపై భారాలు మోపుతు కార్పోరేటర్లకు విద్యుత్ చార్జీల రాయితీలు ఇస్తున్నదని దానిని ప్రజలు ఎండగట్టాలన్నారు. బోరు బావుల ద్వారా పంటలను పండించుకుంటున్న రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వకుండ నాణ్యమైన విధ్త్ అంటూ మీటర్లు బిగించేపద్దతికి చేసే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెస్తరాజు, రజిత, పి.వెంకటేశ్వర్లు, ఆర్.జయ, గోపాల్, ఆంజినేయులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చమంటే నోటీసులా

**నందికొట్కూరు,ఆగష్టు 28,ప్రభాతవార్త:** ఎన్నికలలో, పాదయాత్రలో సి.పి.యస్.రద్దుచేసి పాతపద్దతిలో పించన్ విధానం అమలు చేస్తామని హామీ నందున నేడు ముఖ్యమంత్రిని అమలు చేయమని కోరుతున్నామని అందుకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారని యు.టి.యఫ్.నాయకులు ఎస్.ముర్తుజావలి తెలిపారు. ఆదివారం 1వ తేదీన ఉద్యోగస్తులు,ఉపాధ్యాయ సంఘాలు చేపట్టే విజయవాడ మిలియన్ మార్చ్‌లో పాల్గొనకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు నోటీసులు అందజేస్తు మాకు అందుబాటులో ఉండాలని, ఎక్కడి కెళ్ళిన మీ పూర్తి సమాచారం మాకు అందాలని, గత రెండు రోజులుగా పోలీసులు పాధ్యాయుల మరియు ఉద్యోగస్తుల ఇళ్ళపై నిఘాపెట్టి వారి వాహనాలపై కూడ ప్రతి కదలికలను గమ నిస్తున్నట్లుగా ఉద్యోగస్తులు చర్చించుకుంటున్నారు. గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసులు చాల అప్రమత్తంగా ఉన్నట్లుగా తెలిసింది. అయితే మరో వైపు నియోజకవర్గం స్తాయి యన్.జి.ఒ మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయవాడలో కార్యక్రమం జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్లుగా తెలిసింది.

## క్రీడాపోటీలకు క్రీడామైదానం సర్వంసిద్ధం

**- క్రీడాపోటీల చైర్మెన్ మధుసూధనరావు**

**పగిడ్యాల, అగస్టు 28, ప్రభాతవార్త :** క్రీడాపోటీలు సోమవారం నిర్వహించేందుకు సర్వంసిద్ధంచేసినట్లు క్రీడాపోటీల చైర్మెన్ మధుసూధనరావు అదివారం తెలిపారు. జాతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహించడం అనవాయితీగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే క్రీడాపోటీలకు క్రీడా మైదానం సర్వం సిద్దంచేశారు. జాతీయ క్రీడాదినోత్సవం పురష్కరించుకుని 26, 27 తేదీలలో క్రీడాపోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేపట్టారు. అయితే వర్షాభావపరిస్థితితుల కారణంగా క్రీడామైధానం బురదమయం కావడంతో క్రీడాపోటీలను వాయిదా వేశారు. అయితే ఎట్టకేలకు జాతీయ హాకీక్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న బాల, బాలికలకు క్రీడాపోటీలు నిర్వహించేందుకు సర్వం సిద్దంచేశామనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడాపోటీల చైర్మెన్ మధుసూధనరావు తెలిపారు. ఈ క్రీడాపోటీలలో అయా పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాపోటీల్లో పాల్గొనే బాల,బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ క్రీడాపోటీల చైర్మెన్ మధుసూధనరావు, క్రీడా శ్రీ తోకల పీతాంబరరెడ్డి కోరారు.

## వికలాంగుల పెన్సన్‌ను ఆరు వేలకు పెంచాలి

**వెలుగోడు,ఆగష్టు 28,ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా దివ్యాంగులకు(వికలాంగులు) ఇచ్చే పెన్స‌న్‌ను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాలని అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా విహెచ్‌పియస్ అధ్యక్షులు గంగాధర్‌శెట్టి,వెలుగోడు మండల అధ్యక్షులు రవూఫ్ మాట్లాడుతు నిత్యావసర సరుకులతో పాటు అన్ని ధరలు పెరిగి పోయాయని వికలాంగుల కుటుంబ పోషణ భారమైనందున పించన్‌ను పెంచాలని అలాగే జగనన్న కాలనీలలో వికలాంగులకు పెళ్ళి కానుక, జగనన్న కాలనీలో ప్రాధాన్యత, స్కూటర్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సభ్యులు సుమతి, ఖాదరయయ, నురమీన్, విష్ణు, రమేష్, మన్సూర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో సామాన్యులు బతకలేరు

**నందికొట్కూరు,ఆగష్టు 28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పాలనలో సామాన్యులు బతకలేరని టి.డి.పి. నాయకులు విమర్శించారు. ఆదివారం పార్టీ నాయకుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాధుడే భాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వారు చేస్తున్న ఆరాచకాలను గ్రామంలో గల్లి గల్లి తిరిగి కరపత్రాలు అందజేస్తు పజలకు వివరించారు. కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ ఓబుళ్‌రెడ్డి, మిడుతూరు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య,యం.పి.టి.సి. చినన సుబ్బయ్య, మాజీ సర్పంచ్ ఆలీమొద్దీన్, మాజీ సర్పంచ్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను విచారించడం దారుణం

**పత్తికొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు చలో విజయవాడకు పిలుపునివ్వడం వలన ఉద్యోగులు అందులో పాల్గొంటారని పోలీసులు ఉద్యోగులకు నోటీసులు ఇవ్వడం,ప్రతిరోజు విచారించడం దారుణమని ఎస్‌టియు నాయకులు సత్యనారాయణ,నారాయణలు మండిపడ్డారు. చలో విజయవాడకు పిలుపునివ్వడంతో ప్రతిరోజు వారితో సెల్ఫీఫోటో దిగాలని పోలీసు వారికి ఆదేశాలు ఇవ్వడంతో అందులో భాగంగా పోలీసులు ఎస్‌టియు నాయకులతో సెల్ఫీ దిగడం జరిగింది.

## నిబంధనలు పాటించి గణేష్ పండుగ జరుపుకోవాలి

**దేవనకొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** దేవనకొండ మండల ప్రజలు పోలీస్ వారి నియమ,నిబంధనలు పాటించి గణేష్ పండుగను జరుపుకోవానలి ఎస్ఐ ఏపి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు పెట్టేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం లేకుండ,ఎవ వ్వరికి ఇబ బ్బంది లేకుండ పెట్టుకోవాలని,ముఖ్యంగా 6 అడుగుల నుండి 8అడుగులు మాత్రమే వినాయక విగ్రహాలు ఉండాలని (గ్రామీణ ప్రాంతాలు అయినందున కరెంటు తీగలు దృష్టిలో పెట్టుకుని),కులము పేరుతో మతం పేరుతో పూజలకు ఎవ్వరికి కూడ అడ్డుకోరాదన్నారు. వినాయక పండుగను కులమత బేధాలు లేకుండ ప్రజలందరు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. వినాయక నిమజ్జనంలో ఎలాంటి గొడవలు,అల్లర్లకు పాల్పడరాదన్నారు. పై నియమ,నిబంధనలు తూ.చ తప్పకుండ పాటించాలని ఏవైన సంఘటనలు జరిగితే కమిటీ ఆర్గనైజర్స్ ,మెంబర్స్ పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## చావింట్లో వదలని ఖాకీ నీడ

**పత్తికొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇట్రెడ్డి రామమోహన్‌రెడ్డి కుటుంబ సభ్యుడు ఇట్రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అకాల మరణంతో భాదలో ఉన్న సమయంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని అణచివేసే క్రమంలో ఎస్‌టియు జిల్లా కార్యదర్శిగా ఉన్న రామమోహనరెడ్డిని మీ లొకేషన్ కావాలని,ఎటువంటి సందర్బంలో ఉన్నా మాతో ఫోటో దిగి తీరా లని మా విధిలో భాగంగా ఇది తప్పదని పత్తికొండ పోలీసు వారు చాలా ఇబ్బందికి గురి చేశారని రామ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యున్ని కోల్పోయి బాదల్లో పరామర్శించాల్సిన చోట ప్రభుత్వం ఇలా వ్యవహరించడంతో అక్కడున్న వారు ఇదేం ఖర్మరా బాబూ అనుకున్నారు.

## తెలుగుబాష తీయ్యదనం చాల గొప్పది

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 28, ప్రభాతవార్తః** తెలుగుబాష దినోత్సవాన్ని పురష్కరించుకొని నంద్యాల లయన్స్‌క్లబ్ అధ్వర య్యంలో పురష్కారాలను లయన్స్‌క్లబ్ స్వర్ణోత్సవవేడుకల్లో భాగంగా తెలుగుబాష అభివృద్ధికి కృషిచేసిన నలుగురి కవులను సన్మానించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి కురా ప్రసాద్, కోశాధికారి రత న్, సీనియర్ లయన్ స్ సభ్యులు డా.గెలివి సహదేవుడు, డా.రవికృష్ణలు పేర్కొన్నారు. తెలుగుబాష తీయ్యదనం చాల గొప్పదని తెలుగు మాట్లాడడంలోను పాట పాడడంలోను కవితలు వినిపించడంలోను రాగయుక్తంగా పద్యాలు పాడడంలోను ఆనందం అనుభూతి కలుగుతుందన్నారు. తెలుగుబాష కోసం ఇరురాష్ట్రాల్లోని ప్రజలు తెలుగు మాట్లాడడానికి ఇష్టపడతారని తెలిపారు. నలుగురు కవులైన తిమ్మాపురం ఆదర్శపాఠశాల తెలుగు అధ్యాపకులు డా.నీలం వెంకటేశ్వర్లు , తిమ్మాపురం జడ్పీ స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు భవాని నీలావతమ్మ, నంద్యాల నీటిపారుదల శాఖ ఉద్యోగి కవయిత్రి సూర రత్నలక్ష్మీ, నంద్యాలకు చెందిన కవి కొప్పల ప్రసాద్‌లు ఈపురస్కారాలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా వారిని సన్మానించడం జరిగింది. తెలుగుబాషను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం గొప్ప విషయమని తెలుగు చదివిన ఎందరో ఇతర దేశాల్లో కూడ ఉన్నత పదువులు లభించాయని తెలుగుబాషను కించపరచడం తగదని వారు పేర్కొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

**- కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బాబురావు**

**మంత్రాలయం,ఆగస్టు 28,ప్రభాతవార్త:** అక్టోబర్ 17 నుండి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో జరిగే భారత్ జోడో యాత్రనును కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బాబురావు పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన పాత్రికేయులతోమాట్లాడుతూ అక్టోబర్ 17న ఉదయం కర్ణాటకలోని మోకా నుండి బయలుదేరి ఆలూరు నియోజకవర్గంలోని కురవళ్ళి గ్రామంలో మధ్యాహ్న భోజనం చేస్తారన్నారు.అక్కడనుండి పాదయాత్ర చేసి హులేబీడు గ్రామ సమీపంలో రాత్రిబస చేస్తారన్నారు.18న ఉదయం ధణాపురం చేరుకొని రాత్రి ఆదోనిలోని రాయలసీమ మిల్లు రాయనగర్ సిరుగుప్ప రోడ్డునందు రాత్రిబస చేస్తున్నట్లు చెప్పారు.19న ఉదయం అక్కడనుండి పాదయాత్ర బయలుదేరి కుప్పగల్ సర్కిల్ తరువాత మధ్యాహ్న భోజనం చేస్తారన్నారు.అక్కడనుండి పెద్దతుంబళం మీదుగా కోసిగి వరకు పాదయాత్ర చేస్తారన్నారు.కోసిగిలోనే రాత్రిబస చేస్తారన్నారు.20న ఉదయం పాదయాత్ర బయలుదేరి రచ్చుమర్రి సమీపంలో మధ్యాహ్న భోజనం చేస్తారనా న్రు.అక్కడనుండి ఏపి సరిహద్దు గ్రామమైన మాధవరం గ్రామం వద్ద కర్ణాటక బార్డర్‌లోకి రాహుల్‌గాంధీ పాదయాత్రతో నియోజకవర్గంలో పాదయాత్ర ముగుస్తుందన్నారు.కాబట్టి పార్టీ కార్యాకర్తలు,నాయకలు,అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్,అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి,ఐఎన్‌టియుసి నాయకులు బతుకన్న,మైనార్టీ ఛైర్మెన్ దాదాగాంధీ,బళ్ళారి,కర్నూలు డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు స్వర్గీయ బాలరంగస్వామి

**పత్తికొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు పని చేస్తూ ప్రజల మనసును దోచుకుని అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలకు అజాతశత్రువుగా స్వర్గీయ బాలరంగస్వామి పేరు పొందారని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఈడిగ రంగగౌడ్ అన్నారు. ఆదివారం బాలరంగస్వామి 14వ వర్ధంతి వేడుకలను ఆయన కుటుంబ సభ్యులతో పాటు పార్టీ శ్రేణులు శ్రీ శారదా వృద్ధాశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండి మల్లికార్జున,పబ్లిక్ రీడింగ్ రూమ్ అధ్యక్షులు పూన మల్లికారుజన తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి బాలరంగస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోరంట్ల,కర్ణం చంద్రన్న,అడ్వకేట్ నాగేష్, సిసి రంగన్న,మిలిటరీ హుస్సేన్,రామాంజనేయులు,శంకరయ్య,ఆచారి,బాల రంగస్వామి సతీమణి రామాంజినమ్మ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి రోజు కుట్టుమిషన్లు అందజేత

**పత్తికొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** సెప్టెంబరు 2న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందచేయడం జరుగుతుందని పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో జగనన్నకు తోడుగా అక్కచెల్లెమ్మలకు అండగా ఏర్పాటు చేసిన వైఎస్ విజయమ్మ మహిళా ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమంలో భాగంగా నాల్గవ విడత శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన అక్కచెల్లెమ్మలకు కుట్టుమిషన్లు అందచేయడం జరుగుతుందన్నారు. త్వరలో సేవాదళ్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ నందు కుట్టు నేర్చుకున్న మహిళలతో ఎగ్జిబిషన్ మరియు అమ్మకం కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. అక్కచెల్లెమ్మలు స్వశక్తితో,మహిళా సాధికారతతో జీవించాలని అందుకు అందరి సహకారం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనీత,బోడ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బషీర్బాగ్ విద్యుత్ అమరవీరులకు జోహార్లు

**ఆదోని,ఆగస్టు 28,ప్రభాతవార్త :** విద్యుత్ రంగంలో వినాశకర సంస్కరణలు వ్యతిరేకిస్తూ సాగిన మహోద్యమంలో అశువులు బాసిన అమరవీరులు రామస్వామి,రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పిస్తూ సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. సంతాప సభ కార్యక్రమానుద్దేశించి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వీరన్న,పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,పట్టణ,మండల కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్,రామాంజనేయులు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలను ప్రతిఘటించడంలో తెలుగు ప్రజలకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. ముఖ్యంగా 2000లో సాగిన మహోద్యమం బషీర్బాగ్ కాల్పుల్లో ముగ్గురు యువ కిశోరాలు ప్రాణత్యాగం చేశారని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా వినాశకర సంస్కరణలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమం సాగింది,కొనసాగుతుందన్నారు. విద్యుత్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఇప్పటికే దేశవ్యాప్తంగా విద్యుత్ ఇంజనీర్లు,ఉద్యోగులు,కార్మికులు ఉద్యమిస్తున్నారన్నారు. కావున ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న భారాలను వ్యతిరేకిస్తూనే దేశవ్యాప్తంగా సాగే ఆందోళనలు,పోరాటాల్లో పాల్గొనడమే విద్యుత్ అమరవీరులు రామస్వామి, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, తిక్కప్ప,ఉచ్చీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్షర వెలుగు అక్షర భారత్ విద్యా ప్రాజెక్టు విసిఓలకు ఇంటర్వ్యూ

**- మండల కోఆర్డినేటర్ రాంకొండ లక్ష్మణ్**

**తుగ్గలి,ఆగస్టు 28,ప్రభాతవార్త :** అక్షరాలు రాని వారంతా అక్షర వెలుగు అక్షర భారత్ విద్యా ప్రాజెక్టు ద్వార అక్షరాలు నేర్చుకోవచ్చునని మండల కోఆర్డినేటర్ రాంకొండ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్ కార్యాలయం నందు విలేజ్ కోఆర్డినేటర్‌ల నియామకానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులకు అక్షర భారత్ అక్షర వెలుగు విద్యా ప్రాజెక్టు గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ రాంకొండ లక్ష్మణ్ మాట్లాడుతూ నిరక్షరాస్యతను రూపుమాపేందుకే సెంటర్‌ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అక్షర వెలుగు అక్షర భారత్ ప్రాజెక్టు ద్వార ప్రతిఒక్కరికి విద్యను అందించా లన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. నిరక్షరాస్యులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని విద్యాబుద్దులు నేర్చుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

## ‘ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో వికలాంగ దినోత్సవం..’

**కొలిమిగుండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు గోపాల్‌గారి దస్తగిరి, పెద్ద నారాయణ, వెంకటక్రిష్ణయ్య, మండల కమిటీ అధ్యక్షులు నాగంజనేయ తదితరుల ఆధ్వర్యంలో వికలాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విహెచ్‌పిఎస్ నాయకులు క్రిష్ణమోహన్, రామాంజనేయ తదితరులు సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణమాదిగ వికలాంగుల హక్కుల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. వికలాంగులు పింఛన్ పొందుతున్నారంటే అది కేవలం మందకృష్ణ గారి పోరాట పలితమేనని వారు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరరవికుమార్, లాయర్ దస్తగిరి, అంకన్న, వెంకటరాముడు, వెంకటస్వామి, అంజనేయ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్‌కు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఆదోని,ఆగస్టు 28,ప్రభాతవార్త :** ప్రభుత్వ హాస్టల్‌కు సొంతభవనాలు,మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు తిరుమలేష్,డివిజన్ ఉపాధ్యక్షుడు ఖాదర్,హాస్టల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్,చక్రవర్తిలు అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక ఎమ్మిగనూరు సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థు లకు కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచాలన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ట్రంక్ పెట్టెలు,దుప్పట్లు కూడ ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వ హాస్టల్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా తెలియజేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు హాస్టల్ కమిటీ నాయకులు హనుమంతు,సిద్దు,ఉదయ్,నాగేంద్ర, జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్,ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**దేవనకొండ,ఆగస్టు 28,ప్రభాతవార్త :** మండలంలో ఖాళీగాఉన్న అంగన్‌వాడి టీచర్,ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని పత్తికొండ సిడిపిఓ సావిత్రి ఆదివారం విలేకర్లకు తెలిపారు. మండలంలో ఖాళీగా ఉన్న తువ్వదొడ్డి గ్రామ అంగన్‌వాడి టీచర్‌కు ఈడబ్ల్యుఎస్ క్యాస్ట్ వారు దరఖాస్తు చేసుకోవాలని అలాగే మాచాపురం ఆయా పోస్టుకు ఈడబ్ల్యుఎస్ క్యాస్ట్ వారు,నేలతలమరి-1 ఆయా పోస్టుకు ఓసి కులానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత టీచర్,ఆయా పోస్టులకు వెలువడిన కులాల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 30న ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణి

**వెలుగోడు,ఆగష్టు 28,ప్రభాతవార్త:** ఈనెల 30న పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో శ్రీ వాసవి కాంప్లెక్స్ ఆవరణంలో శ్రీలక్ష్మీప్రసన్న వేంకటేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయ విగ్రహాల పంపిణి చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మరియు శారదా జ్ఞాన సరస్వతి పీఠాధిపతి శ్రీశివయోగేంద్ర సరస్వతి ఉదయం పది గంట లకు ప్రారంభిస్తారని కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు,

## అన్ని పాఠశాలల్లో విద్యాపండుగ

**కర్నూలు విద్య, ఆగష్టు 28, ప్రభాతవార్తః** జిల్లాలోని ఉపవిద్యాధికారులకు, మండల విద్యాధికారులకు, అన్ని యాజమాన్యలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర పాఠశాల కమిషనర్ అదేశాల మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5న సందర భంగా అన్ని పాఠశాలల్లో 29-08-2022 నుండి 05-09-2022 వరకు విద్యాపండుగ జరపవలసిందిగా అదేశించడమైంది. ఈకార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలను కూడ కమిషనర్ వారు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ ఉత్తర్వులను అందరికి వాట్సప్‌ద్వారా పంపడం జరుగుతుంది. కార్యక్రమాలకు పేరెంట్స్ కమిటీ, నాన్ గవర్నమెంట్ అర్గనైజేషన్ వారిని, దాతలను, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వారిని, తల్లిదండ్రులను, రిటైర్డు టీచర్స్‌ను అహ్వానించాల్సిందిగా తెలియజేయడమైంది. అలాగే పబ్లిక్ రిప్రజెంటేషన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఉపవిద్యాధికారులు, మండల విద్యాధికారులు ఈవిద్యాపండుగను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా అదేశించడమైంది.

## వెల్దుర్తి గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి,ఆగస్టు28,ప్రభాతవార్త :** వెల్దుర్తి శాఖ గ్రంథాలయాన్ని ఆదివారం జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి కాటంప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు.కర్నూలు జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన కార్యదర్శి వెల్దుర్తికి మొట్టమొదటి సారి రావడంతో గ్రంథాలయాధికారిణి కవితబాయి,కమిటీ సభ్యులు వి.యం. హరిసింహానాయుడు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఆకస్మిక తనిఖీలో భాగంగా వచ్చిన ఆయన పాఠకుల సందర్శనాంతరం ఉంచిన పుస్తకాలను,రికార్డులు పరిశీలించారు.గ్రంథాలయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.అనంతరం కమిటీ సభ్యులు హరిసింహానాయుడు శాలువ,పండ్లు,కానుకలతో సత్కరించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి స్థాయికి తాను చేరుకోవడానికి చాలా కష్టపడ్డానన్నారు.మండలంలో సంచి,మిని గ్ర ంథాలయాలు ఏర్పాటుచేయడ ంపై గ్రంథాలయాధికారిణిని ఆయన అభినందించారు.ఇటీవల 75వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా 75 మంది ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల పేరిట కమిటీ సభ్యులు, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడుని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అన్నిబాషలను ప్రేమించాలి కానీ.. అమ్మబాషను మరువరాదు



**నంద్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్తః** తీయ్యనైన తెలుగుబాష పరిరక్షణ ప్రతి తెలుగువాడి కర్తవ్యంగా భావించాలని అన్ని బాషలను ప్రేమించాలి కానీ అమ్మబాషను మరవకూడదని జిల్లా సాహితి స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల శాఖ గ్రంథాలయంలో తెలుగుబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుతల్లి చిత్రపటానికి వ్యవహారిక బాషోద్యమ పితామహుడు గిడుగు రాంమూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.మహానంది ఎంఇఓ రామసుబ్బయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు గోపాల్, తెలుగుపండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి, మద్దిలేటి, ఎన్‌జిఒ అధ్యక్షులు మణిశేఖర్‌లు మాట్లాడారు. తెలుగుజాతి ఘనవారసత్వం సంస్కృతికి మూలధనం అన్నారు. పిల్లల తెలివితేటలు ఘననీయంగా పెంపొందాలంటే మాతృబాష కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మన తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు బాషాభివృద్ధికి కృషిచేయాలని కోరారు. తెలుగు బాషలోని జాతీయాలు, చమత్కారాలు, శతకపద్యాలు, సామెతలు, పొడుపుకథలు, ఈతరం పిల్లలు నేర్చుకునేలా చూడాల్సిన బాధ్యత మనపెద్దలపైన, మన కుటుంబీకులపై ఉందన్నారు. తెలుగుబాష ఔన్నత్యం, తెలుగుబాట, పద్యం, వినసొంపుగా ఉండి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈసందర భంగా కొంతమంది కవులును సన్మానించారు. కవి సమ్మేళనంలో కవులు శేషఫణి, కొప్పుల ప్రసాద్, నీకంఠమాచారి, మాబాష, నీలం వెంకటేశ్వర్లు, రఫీలు కవితలు వినిపించారు. విద్యార్థులు అలపించిన నీతిపద్యాలు అందరిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీధర్, రమేష్, రామచంద్రమూర్తి, వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మాలలు ఐక్యత కలిగి అన్నిరంగాల్లో ముందుండాలి

**నంద్యాల రూరల్, ఆగష్టు 28, ప్రభాతవార్తః** మాలలు ఐక్యతగా ఉండి అన్ని రంగాల్లో ముందుండాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో హాలోమాల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకొని జిల్లాకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షున్ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రామసుబ్బయ్య అధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ మాట్లాడుతూ మాలల అభివృద్ధికి అన్నిరం గాల్లో ఆర్థికంగా బలపడి కమిటీ నిర్ణయాలకు అందరు సహకరించాలన్నారు. మాలలందరం కలిసికట్టుగా ఉండి పనిచేసుకోవాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే అందరం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచా ్చరు. మాలలందరు ఏకతాటిపై ఉండి దాడులను అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, పెరుమాళ్ళ రాముడు, రమేష్‌బాబు, చెన్నయ య్య, చంద్రశేఖర్, సంజన్న, వుశేనయ్య, జామన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 28 సంవత్సరాల తర్వాత ఒక్కటైన పూర్వపువిద్యార్థులు..**

**- గురువులకు సన్మానం,మెమొంటోల అందజేత..**

**- మీ సన్మానం మాకు కాదు.. విద్యాధి దేవతలకు..**



**వెల్దుర్తి,ఆగస్టు28,ప్రభాతవార్త :** వెలు ్దర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి చదువుకున్న 1994-95వ సంవత్సరానికి చెందిన పూర్వపువిద్యార్థుల అపూర్వసమ్మేళనం ఆదివారం అదే పాఠశాలలో నిర్వహించారు.ఆనాడు చదువుచెప్పిన గురువులను ఆ పాఠశాల గేటు వద్ద నుంచి పూర్వపువిద్యార్థులు పూలతో స్వాగతం పలికారు.గురువులు సభావేదిక వద్దకు చేరుకున్నారు.ఆనాటి గురువులతో జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నాటి నుంచి నేటివరకు తమకు చదువు చెప్పిన గురువులు,విద్యార్థులు కొంతమంది అకాల మరణం చెందారని వారి ఆత్మశాంతికి 2 నిమిషాలు మౌనం పాటించారు.దాదాపు 28 సంవ త్సరాల తర్వాత ఒక్కటి కావాలని అనుకున్న వెల్దుర్తి పట్టణానికి చెందిన పూర్వపువిద్యార్థులు ముందుగా సమావేశమై బాగా శ్రమించారు.గురువులు,పూర్వపువిద్యార్థుల చిరునామాలు తెలుసుకునేందుకు కష్టపడ్డారు.కష్టపడిన వారికి దాదాపు 100 మందికి పైగా ఈ వేడుకలకు హాజరవ్వడంతో ఆనందంలో మునిగారు.గురువులు శంకరయ్య, శర్మ, క్రిష్ణకుమార్, రఫీక్, విశ్వేశ్వరయ్య,, సుబ్బయ్య,పరమేష్‌లను శాలువ,పూలమాలలు,దుస్తులు,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తుపెట్టుకొని ఈ వేడుకలకు ఆహ్వానించి ఇంతలా సత్కరిం చటం చాలా సంతోషంగా ఉందన్నారు.మీ సన్మానం మాకు కాదు విద్యాధి దేవతలకు అన్నారు.సమాజంలో ఎలా బ్రతకాలో మీకు నేర్పాల్సిన పని లేదన్నారు.అయితే సమాజంలో ఇతరులకు,మీ తోటి స్నేహితులకు,ఆపదలో ఉన్న వారిని,నిరుపేదలకు తమ వంతుగా సహాయసహాకారాలు అందించి, సేవాకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అది మాట సహాయమైనా,ఆర్థికసహాయమైనా పరువా లేదన్నారు.మీరు కష్టపడి మీ పిల్లలను బాగా చదివించుకొని మంచి మార్గంలో పయనించాలన్నారు.నాటి జ్ఞాపకాలను పూర్వపువిద్యార్థులు గుర్తుచేసుకున్నారు.అనంతరం గురువులతో వారు కలిసి సహాపంక్తి భోజనం చేశారు.ఈ కలయిక గుర్తుగా అందరికి మెమొంటోలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు అల్లబకాష్,రాజవీరన్నఆచారి,చెన్నారెడ్డి,సుధీర్‌రెడ్డి,రాజశేఖర్,బాచి,పోలీస్‌మధు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే యువతకు భవిష్యత్తు

**ఆస్పరి,ఆగస్టు 28,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో యువతకు టిడిపితోనే భవిష్యత్తు ఉంటుందని వైసిపి పాలనలో యువతకు భవిష్యత్తు అంధకారంలో ఉందని టిడిపి యువ నాయకులు సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వీరేష్,తాలుక తెలుగు యువత నాయకులు వెంకటేష్‌ల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ బృతిని అటకెక్కించి ప్రభుత్వ ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషను ఎప్పుడు వెలువడతాయో తెలియక నిరుద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌లో పేర్కొన్న ప్రకారం ఈ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు దాటి నెలలు గడిచిపోతున్నా ఫలితం కనిపించకపోవడంతో లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌లో పేర్కొన్న విధంగా ఉద్యోగాలను భర్తీ చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మారేష్,జూనియర్ ఎన్‌టిఆర్ సేవా సమితి అధ్యక్షుడు వీరేష్,తెలుగు యువత నాయకులు గోవర్ధన్,లక్ష్మణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలుసుకుని.. ప్రజలకు భరోసా ఇవ్వడానికే రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర..

**కల్లూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్తం :** దేశ ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడానికే రాహుల్ గాంధీ పాదయాత్ర చేపడుతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ కుటుంబ వారసుడు దేశం కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ మనవడు స్వర్గీయ రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ భారతదేశ ఐక్యత కొరకు భారత్ జోడో పాదయాత్రను సెప్టెంబర్ నెల 7వ తేది నుండి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పన్నెండు రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు మూడు వేల ఆరు వందల కిలోమీటర్లు నూటా నలభై ఎనిమిది రోజులు జరుప తలపెట్టిన పాదయాత్ర నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగువందల రూపాయలు ఉన్న వంట గ్యాస్ ధర ఇప్పుడు బీజేపి ప్రభుత్వంలో అమాంతం పదకొండు వందల యాభై రూపాయలు పెరిగి సామాన్య మానవుని నడ్డి విరుస్తున్న ఈ బిజేపి ప్రభుత్వానికి అలాగే పన్నుల భారంతో చివరకు చెత్తపై పన్నులు వేసి తుగ్లక్ పాలనను తల పిస్తున్న వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్టోబర్ 15వ కర్నాటక సరిహద్దు గ్రామమైన మోకా గ్రామం వద్ద ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ప్రవేశించి ఆలూరు కురవళ్లి గ్రామం మీదుగా ఆదోని నియోజకవర్గం హాలేబీడు గ్రామం వరకు జరుగును అలాగే 18వ తేది అక్కడి నుండి ధనపురం ఆదోని పట్టణం రాయలసీమ మీల్స్ రాయనగర్ శిరిగుప్ప రోడ్డు నందు రాత్రి బస 19వ తేది అక్కడి నుండి కుప్పగల్ మంత్రాలయం



నియోజకవర్గం మార్కెట్ యార్డ్ నందు రాత్రి బస రాష్ట్రంలోనికి రాహుల్ గాంధీ పాదయాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దేవి శెట్టి ప్రకాష్ పిసిసి అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గుప్త యం సుంకన్న గోవింద మొదలగు వారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమఠంలో ఇతిహాసం.. సంశోధనపై సెమినార్

**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఇతిహాసం, సంశోధనపై సెమినార్ జరిగింది. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో గురురాజాంగణ భవనంలో ఈ సెమినార్ నిర్వహించారు. భారతదేశంలోని పురాతన ప్రతిమలు, వాటి లక్షణాలు, శాసనాలు, రాగి, రాతి, తాటి ఆకుల గ్రంథాల చరిత్రలు, హరిదాసు పాటలపై ఈ సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న దేశంలోని వివిధ యూనివరి ్సటీల ప్రొఫెసర్లు, ద్వాన్‌లు, పండితులు దాస సాహిత్య మాన్యువల్ స్క్రిప్టులు తదితర అంశాలకు సంబంధించి తమ ప్రదర్శనను అందించారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ ఆనందతీర్థాచార్, పీఠాధిపతికి శ్రీ శ్రీనివాస దేవర ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రొఫెసర్లు రచించిన గ్రంథాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురుసార్వభౌమ దాససాహిత్య ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ అప్పన్నాచార్య, ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్, ఏఏఓ. మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# యధావిధిగా స్పందన కార్యక్రమం

**- జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్**



**కర్నూలుక్రైం, ఆగస్టు28, ప్రభాతవార్త:** నేడు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నేరుగా వచ్చి తమ సమస్యల గురించి అర్జీలు, వినతులు అందజేయ వచ్చని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శరవేగంగా సాగుతున్న.. గాలి గోపురం పనులు



**మిడుతూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ ప్రధాన నూతన గాలి గోపురం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ ధర్మారెడ్డి దేవాలయాన్ని సందర్శించి గాలి గోపురం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మిడుతూరు ప్రజల కల త్వరలో నెరవేనుందని, వచ్చే ఏడాది తిరుణాల సమయానికల్లా గాలి గోపుర నిర్మాణం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని గాలి గోపుర దేవాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి తెలిపారు.

# అధైర్యపడకండి.. అండగా ఉంటాను

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త :** అధైర్యపడకండి అన్నివిధాలుగా అండగా ఉంటానని పత్తికొండ నియోజక వర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి హోసూరు శ్రీకాంత్‌రెడ్డి కుటుంబసభ్యులతో అన్నారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బెంగుళూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందిన హోసూరు చెన్నారెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి భౌతికదేహానికి ఆమె ఆదివారం నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉచిత అంబులెన్స్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు ఆగస్టు 28 ప్రభాతవార్తః** ఎమ్మిగనూరు పట్టణంలో స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మునిసిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ ఆహ్మద్ ఉచిత అంబులెన్స్ వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయగా పట్టణ సిఐ మధుసుదన్, రూరల్ సిఐ మంజునాథ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలకు, నిరుపేదలకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ ను ఏర్పాటు చేయడం హర్షణీయమని అభినందించారు. ఈకార్యక్రమంలో వైద్యులు మనోజ్ కుమార్, కార్తిక్, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ యూకె. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా కర్ణాటకకు వెలుతున్న ఎరువులు..!

- చెక్‌పోస్ట్ మీదుగా యధేచ్ఛగా తరలింపు
- ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తున్న డీలర్లు
- పట్టించుకోని అధికారులు









**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండలంలోని ఎరువుల డీలర్ల అవినీతి దందాకు అంతులేకుండా పోయింది. ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఎరువుల డీలర్లు రైతులకు ఎరువులు అందించడంలో చుక్కలు చూపిస్తున్నారు. సకాలంలో రైతులకు ఎరువులు కొరత లేకుండా అందించాలనే సదుద్దేశంతో ఎరువుల డీలర్లకు ఎరువులను అందిస్తోంది. అదే అదునుగా భావించిన డీలర్లు స్థానిక రైతులకు ఎరువులను ఇవ్వకుండా పక ్కనున్న రాష్ట్రాలకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉదయం మొదలుకొని మధ్యాహ్నం, రాత్రి అనే తేడాలు లేకుండా ఆటోలు, టెంపోలు, లారీలలో సరిహద్దులు దాటిస్తూ అక్రమంగా లక్షలు సంపాదిస్తున్నారు. అయితే ఎరువులను కర్ణాటకకు తరలించి స్థానిక రైతులకు లేకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అధికంగా వాడే యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను యధేచ్ఛగా కర్ణాటకకు తరలిస్తున్నారు. ఏపి ఎరువులుఏపిలేనే విక్రయించాలని నిబంధనలు ఉన్నా ప్రభుత్వ నిభంధనలు తుంగలో తొక్కి తాము ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించమని డీలర్లు చెప్పకనే చెబుతున్నారు. ఈ అక్రమ ఎరువుల దందా మాధవరంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ మీదుగా జరుగుతోంది. చెక్‌పోస్ట్‌లో ఇంత జరుగుతున్నా సంబంది తఅధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ రైతులు వాపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు, పోలీసులు, చెక్‌పోస్ట్ సిబ్బంది మూడు శాఖల అధికారులు తమకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గత కొద్దిరోజుల క్రితం ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి, ఏఓ గణేష్ ఆధ్వర్యంలో మాధవరంలోని ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి అనుమతి లేని ఎరువులను విక్రయించకూడదని రూ. లక్షలు విలువచేసే ఎరువులను సీజ్ చేశారు. నాలుగు దుకాణాలలోని ఎరువులను సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అదే సమయంలో ఎరువులను కర్ణాటకకు తరలించడానికి వీలు లేదని అధికారులు ఖరాఖండిగా డీలర్లకు సూచించారు. అయితే ఎరువుల డీలర్లు మాత్రం అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ యధేచ్ఛగా ఎరువులను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు. మాధవరంలోని రాయచూరు రోడ్డులో ఉన్న ఎరువుల డీలర్లు ఈ అక్రమ ఎరువుల దందా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఆదోని రోడ్డులో ఉన్న ఎరువుల డీలర్ సైతం అధికంగా ఎరువులను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తెలిసింది. డీలర్లు ఇచ్చే మామూళ్ళకు అలవాటు పడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నటు ్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎరువులను కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళ్ళకుండా అరికట్టి స్థానిక రైతులకు ఎరువులు కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి గణేష్‌కు ప్రభాతవార్త వివరణ కోరగా ఎరువులు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తమకు సమాచారం లేదన్నారు. ఆదివారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశామన్నారు. ఎరువులను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, లైసెను ్సలు రద్దుచేస్తామని తెలిపారు.

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యం

**- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామానికి చెందిన దాదాపు 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి మంత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో వైకాపా పార్టీలో చేరారు. శంకరప్ప, మహలింగప్ప, మల్లప్ప తదితరులకు మంత్రి గుమ్మనూరు జయరాం వైకాపా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడ నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, హోలహర్వి మండల కన్వీనర్ భీమప్ప చౌదరి, కురువ కార్పోరేషన్ డైరెక్టర్ బజారప్ప, వైకాపా లింగమల్లప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన వైసిపి నాయకుడు ప్రభాకర్‌నాయుడు

**దేవనకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును ఆదివారం ఈదుల దేవరబండ వైసిపి నాయకుడు ప్రభాకర్ నాయుడు ఆదివారం వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరులో కలిశాడు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు ఈదుల దేవరబండ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు సాగునీరు పుష్కలంగా అందేలా చూడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయం పక్కన పంది మృతి..!

**- కొర్చెవంకలో పందులు మృతి.. పట్టించుకోని అధికారులు**

**హోళగుంద, ఆగస్టు 28, ప్రభాతవార్త :** హోళగుంద మండలంలోని గ్రామ పంచాయతీలో జనవాసుల మధ్య పందులు మృతిచెందినా పట్టించుకునేనాథుడే లేడని గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ పక్కనే ఉన్న కొర్చెవంకలో పందుల సంఖ్యలో పందులు మృతిచెంది దుర్వాసన వెదజల్లుతున్నా పందులను తీసేవారు లేరని గ్రామప్రజలు మండిపడుతున్నారు. అలాగే వాల్మీకి సర్కిల్ పక్కన ఆర్‌బికె కేంద్రం నందు పంది మృతిచెందినా పందుల యజమానులు, పంచాయతీ సిబ్బంది ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో ఏ వీధిలో డ్రైనేజీలు చూసినా గత కొన్నిరోజుల నుండి పదుల సంఖ్యలో పందులు మృతిచెందుతున్నా పందుల యజమానులు మాత్రం ఇష్టారాజ్యంగా.. నిర్లక్ష్యంగా.. నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పందులు చనిపోవడం వల్ల అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని అలాగే పందులను గ్రామానికి దూరంగా తరలించాలని పంచాయతీ అధికారులు పందుల యజమానులకు నోటీసులు జారీ చేసినా బుట్టదాఖలకు పరిమితమవుతున్నాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పక్కనే ఉన్న డ్రైనేజీలో పదుల సంఖ్యలో పందులు మృతిచెందడం జరిగిందని అయితే విద్యార్థులు ఆ దుర్వాసన మధ్య విద్యను ఎలా అభ్యసించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పందుల యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవాసుల మధ్య విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తూ తిరుగుతున్న పందులను గ్రామానికి దూరంగా తరలించి గ్రామప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అధికారులకు కోరారు. పంచాయతీ అధికారులు గ్రామానికి దూరంగా తరలిస్తారో.. లేదో.. వేచిచూడాల్సి ఉంది.



# 'వైసీపీ ప్రభుత్వానికి పకృతి సైతం అండదండలు

**- జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

**కొలిమిగుండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలన్న ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న పరిపాలను పకృతి సైతం అండదండలు అందిస్తోందని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగా కొలిమిగుండ్ల సమీపంలోని సద్దవెంగన్న చెరువు నిండి అలుగుపై ప్రవహించడంతో జడ్పీచైర్మేన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు బాగా పండాలంటూ ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పేరం సత్యనారాణరెడ్డి, కొట్టం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వైవిఎస్. నారాయణరెడ్డి, పెట్నికోట హుశేని, శివలింగం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో సినీ ప్రముఖులు

**మంత్రాలయం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై సినీ ప్రముఖులు హాస్య నటుడు ధన్‌రాజ్, దర్శకుడు గరుడవేగ అంజి, సినీనటి చాందని ఆదివారం మంత్రాలయం విచ్చేశారు. వీరిక శ్రీమఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు కలెక్టర్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట పిఆర్‌ఓ వ్యాసరాజాచారి తదితరులు ఉన్నారు.



# వెంకటాపురం, పండ్లాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి హారతులు పట్టి ఘనస్వాగతం పలికిన మహిళలు
- ఇంటింటికి వెళ్లి జగనన్న పథకాలు వివరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే
- గ్రామ సమస్యలను ప్రజలను అడిగి స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే



**బనగానపల్లెరూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని వెంకటాపురం, పండ్లాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. గ్రామ మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయంటూ అడిగి తెలుసుకుంటూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలనీలో సీసీ రోడ్లు కావాలని గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కోరగా వెంటనే సీసీ రోడ్ల పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో ప్రతి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార ్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామాల్లో ఎక్కడి వెళ్లినా కూడా ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వైఎస్సార్ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందుతున్నయన్నారు. అయితే టీడీపీ నాయకులు గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయంటూ ప్రజల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా మళ్లీ టీడీపీకి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వైఎస్సార్ సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మంగవరపు శివరామిరెడ్డి, వెంకటాపురం గ్రామసర్పంచ్ తూర్పింటి హరిత, ఎంపిటిసి నాగేశ్వరమ్మ, వెంకటాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు తూర్పింటి శ్రీనివాస రెడ్డి, తూర్పింటి చక్రపాణిరెడ్డి, కొత్తమిద్దెల రామేశ్వరరెడ్డి, గడ్డం పెద్దనాగేశ్వరారెడ్డి, రాజశేఖర్, బాలవెంకట, పండ్లాపురం వైసీపీ నాయకులు ఎస్. రామసుబ్బారెడ్డి, టి. వెంకటేశ్వరరెడ్డి, బి. రామిరెడ్డి, ఆదిరెడ్డి, రవీంద్రారెడ్డి, హెచ్. వెంకట్రామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎంపిడివో శివరామయ్య, ఎంఈవో స్వరూపరాణి, పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ రమణ, సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ పి. రామిరెడ్డి, తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సాయికృష్ణ, విద్యుత్ ఏఈ గర్జప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.